





# విజయభాను

Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, శుక్రవారం 02-02-2024 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 117 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# అభివృద్ధి నినాదం..
# బడ్జెట్ విధానం



- మొత్తం బడ్జెట్ 47,65,768 కోట్లు
- పన్ను రాబడి 26,01,574 కోట్లు
- అప్పులు 16,85,494 కోట్లు
- సార్వత్రిక ఎన్నికలున్నా సాదాసీదాగానే నిర్మల బడ్జెట్
- బడ్జెట్ ప్రసంగంలోనే గెలుపుపై ధీమా..
- పదేళ్ల 'ప్రగతి' చూసి ఓటేయాలని సంకేతం
- కేంద్రం 'మధ్యంతర' బడ్జెట్.. వరాల్లేవు.. వాతల్లేవు
- మధ్య తరగతి గృహ నిర్మాణానికి కొత్త పథకం
- ఆవాస యోజన కింద మరో 2 కోట్ల ఇళ్లు
- 300 యూనిట్ల వరకూ ఉచిత సోలార్ విద్యుత్తు
- రైల్వేలో ఇంధన, మినరల్, సిమెంట్‌కు కారిడార్లు
- వందే భారత్ స్థాయికి మరో 40 వేల బోగీలు
- వెయ్యికిపైగా విమానాల కొనుగోలుకు ఆర్డర్లు
- స్టార్టప్‌ల ప్రారంభానికి లక్ష కోట్ల కార్పస్ ఫండ్
- దేశవ్యాప్తంగా ఐదు ఆక్వా పార్కుల ఏర్పాటు
- 9-14 ఏళ్ల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ టీకా
- ఆయుష్మాన్ భారత్‌లోకి అంగన్వాడీలు, ఆశాలు
- రాష్ట్రాలకు రూ.1.3 లక్షల కోట్ల వడ్డీ లేని రుణాలు

న్యూఢిల్లీ :ఎన్నికల ముందు మరో 'బడ్జెట్ బండి' దూసుకొచ్చింది. 'ఓటాన్' బడ్జెట్ కాస్తా మధ్యంతర బడ్జెట్‌గా మారిపోయింది. పదేళ్ల 'ప్రగతి'పై వివరణ! వరాలూ... వడ్డింపులు లేకుండా... అందమైన భవిష్యత్ వర్ణనతో బడ్జెట్ కథా చిత్రం రక్తి కట్టింది. గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజాకర్షక ప్రకటనలు ఉంటాయని... వేతన జీవికి భారీ ఊరట లభిస్తుందని... పెట్రో ధరల మంట తగ్గుతుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. 'అయోధ్య రాముడి' ఆశీస్సులు మెండుగా ఉన్నాయనుకున్నారేమోగానీ... ఓటరు దేవుడికి మాత్రం ఒట్టి చెయ్యే చూపించారు. గత ఎన్నికల ముందు కూడా మధ్యంతర బడ్జెట్‌నే ప్రవేశపెట్టారు. అప్పట్లో స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 వేలకు పెంచారు. పన్ను ఆదాయం 5 లక్షల వరకూ ఉన్నవారికి రిబేటు ప్రకటించారు. 'పీఎం కిసాన్' పేరిట కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు! దాంతో, ఈ బడ్జెట్‌లోనూ వరాల జల్లులు కురిపించవచ్చని వివిధ వర్గాలు ఆశించాయి! కానీ... నిర్మలమ్మ వీరందరినీ నిరాశపరిచారు. పదేళ్లలో ఎంతో కష్టపడ్డామని, ఇంకెంతో సాధించామని లెక్కలు విప్పారు. అందుకే... ప్రజలు తమకు మరోసారి అద్భుత విజయం కట్టబెడతారనే ఆశాభావం ప్రకటించారు. పదేళ్లలో ఏం చేశామో బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మల ఏకరువు పెట్టారు! ఎప్పట్లాగే, ఆర్థిక క్రమశిక్షణే తమ ప్రథమ లక్ష్యమని చెప్పారు! అందుకు అనుగుణంగానే.. 'గత పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పరిణామం చెందింది' అంటూ తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు! పదేళ్ల కిందటి యూపీఏబీ తమ పాలనలోని విజయ, వైఫల్యాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు! వెరసి, 'ఈసారి బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాలు గుప్పించం... పదేళ్ల మా పాలన చూసి ఓటు వేయండి' అని ప్రజలకు స్పష్టం చేశారు!

నిరుపేదలు, మహిళలు, యువత, రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మల.. వారితోపాటు ఇతరులకూ నిర్దిష్టంగా ఎటువంటి వరాలూ ప్రకటించలేదు. అలాగే వాతలూ పెట్టలేదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనన్న మోదీ సర్కారు ధీమా బడ్జెట్ ప్రసంగంలో ప్రతిఫలించింది! రాబోయే ఐదేళ్లలో మునుపెన్నడూ లేని అభివృద్ధి జరగనుందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ కల సాకారానికి ఇది స్వర్ణ యుగమని నిర్మల చెప్పారు. రాబోయే ఐదేళ్లలో మధ్య తరగతి గృహ నిర్మాణానికి సంబంధించి కొత్త పథకం ప్రకటిస్తామని నిర్మల ప్రకటించారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన కింద మూడు కోట్ల మార్కుకు చేరుకుంటున్నామని, రాబోయే ఐదేళ్లలో మరో రెండు కోట్ల ఇళ్లను నిర్మిస్తామని వెల్లడించారు. రైల్వేలో మూడు (ఎనర్జీ, మినరల్, సిమెంట్) భారీ కారిడార్లను చేపట్టడంతోపాటు ఏకంగా 40 వేల సాధారణ బోగీలను వందే భారత్ స్థాయిలో తీర్చిదిద్దుతామని తెలిపారు. పోర్టు కనెక్టివిటీ కారిడార్లు, హై ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లనూ తీసుకొస్తామన్నారు. విమానాశ్రయాలను విస్తరించడంతోపాటు కొత్తగా వెయ్యికిపైగా విమానాలను కొంటామని చెప్పారు. రూఫ్

తరువాయి 2లో..

## సమ్మిళిత, సృజనాత్మక నిర్ణయాలతో కూడిన మధ్యంతర బడ్జెట్...

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. 'ప్రగతి శీలక బడ్జెట్'గా అభివర్ణించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేందుకు ఈ బడ్జెట్ ఒక గ్యారెంటీ ఇచ్చిందన్నారు. సమ్మిళిత, సృజనాత్మక నిర్ణయాలతో కూడిన మధ్యంతర బడ్జెట్ ఇదని, దేశాభివృద్ధి కొనసాగింపునకు ఈ బడ్జెట్ విశ్వాసాన్ని ఇచ్చిందని చెప్పారు. "యువభారత్ ఆకాంక్షలను బడ్జెట్ ప్రతిబింబించింది. బడ్జెట్‌లో రెండు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఒకటి పరిశోధన, రెండవది సృతనాత్మకత. సాంకేతిక రంగంలో పరిశోధన, సృజనాత్మకత కోసం రూ.లక్ష కోట్ల నిధి ఏర్పాటు చేశాం. తద్వారా దేశాభివృద్ధి కొనసాగింపునకు విశ్వాసాన్ని ఇచ్చాం. వికసిత్ భారత్ నాలుగు

తరువాయి 2లో..

## విశాఖ నుంచి బ్యాంకాక్, కౌలాలంపూర్‌లకు నేరుగా విమానాలు

విశాఖపట్నం: విశాఖ విమానాశ్రయం నుంచి బ్యాంకాక్ (థాయ్‌లాండ్), కౌలాలంపూర్ (మలేసియా) లకు ఏప్రిల్ నుంచి నేరుగా విమాన సర్వీసులు నడవనున్నాయి. ఎయిర్ ఏసియా వెబ్‌సైట్‌లో టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. గురువారం విశాఖలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏపీ విమాన ప్రయాణికుల సంఘం (ఏపీఏటీఏ) అధ్యక్షుడు కుమార్‌రాజా, ఉపాధ్యక్షులు ఒ.నరేష్ కుమార్, డీఎస్ వర్మ ఈ వివరాలు వెల్లడించారు. 'బ్యాంకాక్ విమానం ఏప్రిల్ 9న రాత్రి 11:50 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి.. 2 గంటల 45 నిమిషాల్లో అక్కడికి చేరుకుంటుంది. ప్రారంభ టికెట్ ధర రూ. 7,999. కౌలాలంపూర్ విమానం ఏప్రిల్ 26న రాత్రి 7 గంటలకు అక్కడినుంచి బయలుదేరి.. 4 గంటల వ్యవధిలో విశాఖ చేరుకుంటుంది. ప్రారంభ టికెట్ ధర రూ. 4,999. ఈ రెండు విమానాల్లో ప్రయాణించేందుకు మే వరకు వీసా అవసరం లేదు. ఈ నెల 9 నుంచి విశాఖ-హైదరాబాద్ మధ్య ఎయిర్ ఇండియా మరో సర్వీసు నడపనుంది. మే లేదా జూన్‌లో నేరుగా దుబాయ్‌కు విమాన సర్వీసు ప్రారంభం

తరువాయి 2లో..

## 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### – 3 లేదా 5 రోజులపాటు సమావేశాలు – 7న ఓటాన్ అకౌంట్ బడ్జెట్!

అమరావతి: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజున ఉదయం 10 గంటలకు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆయన ప్రసంగం ముగిశాక.. శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీ అయి సమావేశాల ఎజెండాను ఖరారు చేయనుంది. సభను మూడు రోజులపాటు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మరికొన్ని రోజులు సమావేశాలను పొడిగించాలని ప్రతిపక్ష తెదేపా కోరితే.. మరో రెండు రోజులపాటు సభ నిర్వహించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 6వ తేదీ మంగళవారం కావడంతో 7న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత 15వ శాసనసభకు ఇవి 12వ, చివరి సమావేశాలు కావడం గమనార్హం.






## స్వచ్ఛ భారత్ లో విశాఖ పోర్టు అధారిటీకి మొదటి స్థానం

### – కేంద్ర పోర్టు, నౌకా, జలరవాణా మంత్రిత్వ శాఖలో మూడో స్థానంలో విశాఖ పోర్టు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): విశాఖపట్నం పోర్టు అధారిటీ సిగలో మరో కలికితు రాయి చేరింది. కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా మంత్రిత్వ శాఖలో చేపట్టిన స్వచ్ఛతా పఖ్వాడలో విశాఖ పోర్టు మూడో స్థానం, మేజర్ పోర్టులలో ఏకైక పోర్టుగా అవార్డును అందుకుంది.న్యూ ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా విశాఖపట్నం పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు గురువారం అవార్డును అందుకున్నారు. చైర్ పర్సన్ తో పాటు పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ) హరియా ఉన్నారు. స్వచ్ఛత పఖ్వాడలో భాగంగా కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా మంత్రిత్వ శాఖ కొన్ని సూచనలను అమలు చేయాలని నిర్ధేశించింది. ముఖ్యంగా పాఠశాలలు గ్రామాల దత్తత, సమూహాలకు నీటి శు ద్ధి మరియు పరిశుభ్రత , స్వచ్ఛత ఆడిట్ ల నిర్వహణ, స్వచ్ఛతా అభియాన్ లో భాగంగా సరికొత్తగా నూతన పనులు మరియు కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను మంత్రిత్వ శాఖ పరిగణలోకి తీసుకుంది. అన్ని మేజర్ పోర్టులలోనూ స్వచ్ఛతా పఖ్వాడా అమలు తీరును తెలుసుకునేందుకు బృందాలను ఏర్పాటు చేసింది. వీటిలో ఒక బృందం విశాఖపట్నం పోర్టులో మే 2023లో పర్యటించి స్వచ్ఛపఖ్వాడ అమలు తీరును పరిశీలించి మంత్రిత్వ శాఖకు నివేదికను అందజేసింది. విశాఖపట్నం పోర్టు స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ ను రూపొందించి వివిధ కార్యక్రమాలను అమలు చేసింది. వీటిలో డాక్ ఏరియా పరిశుభ్రత, షెడ్స్ మరమ్మత్తులు, నిరుపయోగంగా, అపరిష్కృతంగా ఉన్న వస్తువులను డిస్పోజ్ చేయడం, అన్ని బోర్డులు, దిక్సూచీలకు ఒకే విధమైన రంగుల విధానాన్ని అమలు చేయడం , పోర్టు రహదారుల మరమ్మత్తులు మరియు శు భ్రపరచడం, టాయిలెట్ ల ఆధునీకరణ, డస్ట్ బిన్ ల ఏర్పాటు, పరిశుభ్రతా మరియు చేయదగిన చేయకూడని పనులకు సంబంధించి సందేశాలతో కూడిన బోర్డుల ఏర్పాటు, డ్రైనేజ్ మరియు వర్షపు నీటి నిర్వహణ మరియు మరమ్మత్తు పనులు, బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటడం, ప రిశుభ్ర వాతావరణాన్ని కల్పించేందుకు పోర్టు సిబ్బందికి నిరంతరం శిక్షణ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం పోర్టు అధారిటీ మూడో స్థానం మేజర్ పోర్టు లో మొదటి స్థానం పొందడంపై పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు పోర్టు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# నేటి నుండి రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : విశాఖపట్నం రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి రెండవ తారీఖు నుంచి మూడు రోజుల పాటు భీమిలి వుడా మిని స్టేడియంలో అండర్ 14 రగ్బీ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించ నున్నామని విశాఖపట్నం రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. లలిత్ కుమార్ తెలియజేశారు. గురువారం స్థానిక సన్ స్కూల్ లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరగబోయే ప్రారంభోత్సవ కార్యమానికి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ రగ్బీ చాంపియన్ షిప్ పోటీలను స్పాన్సర్ చేస్తున్న భీమిలి సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్ కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదమూడు ఉమ్మడి జిల్లాల నుండి బాల బాలికల టీమ్ లు పాల్గొంటాయని, ఒక్కో టీమ్ లో పన్నెండు మంది చొప్పున జిల్లాకు ఇరవై నాలుగు మంది ఆటగాళ్ళు, ఒక కోచ్, ఒక మేనేజర్ చొప్పున హాజరవుతారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ పోటీలకు అబ్జర్వర్ గా రగ్బీ ఇండియా నేషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నోయెల్ మాథ్యూ శ్యామ్ వ్యవహరిస్తారని, అలాగే రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు కూడా హాజరవుతారని చెప్పారు. రగ్బీ చాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విదేశాల్లో ఎంతో ప్రజాదరణ కలిగిన రగ్బీ ఆటను మన దేశంలో కూడా అందరూ ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుండి పిల్లలకు ఈ ఆటలో తర్ఫీదు ఇస్తే ముందు ముందు అంతర్జాతీయ స్థాయిలో మన వాళ్ళు కూడా రాణించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రగ్బీ అసోసియేషన్ కోశాధికారి పి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 4వ జోన్ లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం ఫిబ్రవరి- 01 : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 4వ జోన్ సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలు, కళ్యాణ మండపం, మార్కెట్ల ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 08-02-2024 న ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ రాధాకృష్ణ ఆలయ వార్షికోత్సవం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి మండలం,టి.నగరపాలెం పంచాయతీ,గొల్లవీధి లో శ్రీ రాధాకృష్ణ యూత్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాధా కృష్ణ ఆలయం వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ ఆలయంలో తెల్లవారుజామునుంచే భక్తులు రాధాకృష్ణులను దర్శించుకున్నారు. అంతేకాకుండా ఆలయం లో ప్రత్యేక పూజలు , మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు

### నర్సింగ్ విద్యార్థులకు బీసీఎల్ఎస్ ట్రైనింగ్ కోర్స్ లో శిక్షణ తరగతులు

భీమునిపట్నం :విజయభాను జీవీఎంసీ భీమిలి జోన్ రెండో వార్డ్ సంగివలస ఎన్నారై కాలేజీలో లో 13 నర్సింగ్ కాలేజీలకు చెందిన నర్సింగ్ విద్యార్థులకు బీసీఎల్ఎస్ ట్రైనింగ్ కోర్స్ లో శిక్షణ తరగతులు నేను ఒకటి నుంచి 12వ తేదీ వరకు నిర్వహించను న్నామని బీసీఎల్ఎస్ శిక్షణ ఇన్స్ట్రక్టర్ డాక్టర్ సి రాకేష్ నిర్వహిస్తారని ఎన్నారై ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ పి వి సుధాకర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సీబా ఫ్రాన్సిస్ మరియు ఎన్నారై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# అక్క చెల్లెమ్మల కళ్ళల్లో సంతోషం నింపాలన్నదే సీఎం జగన్ ధ్యేయం

**- పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న సీఎం జగన్ కు రుణపడి ఉండాలి**

**- విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా వై.యస్.ఆర్ ఆసరా సంబరాలు**

**- సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం**



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): వైయస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా మహిళల ఖాతాలో వరసగా 4వ ఏడాది నగదు జమ చేసిన సందర్భంగా వైఎస్ఆర్ ఆసరా లబ్దిదారులతో గురువారం కైలాసపురం డి.ఎల్.బి గ్రౌండ్లో ఆసర సంబరాలు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య మంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సంద్భంగా కెకె రాజు మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లమ్మ కళ్ళల్లో సంతోషాలు నింపడమే ధ్యేయంగా వారికి ఆర్థిక స్వావలంబన కలిగించి ఆకుటుంబానికి వెన్నుదన్నుగా ఉండాలని సదుద్దేశంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆసరా పథకం ద్వారా ప్రతి లబ్దిదారుని అకౌంట్ లో నేరుగా నగదు జమ అయ్యే విధముగా చేసి ఇచ్చిన మాటకు కట్టుబడిన మన ముఖ్యమంత్రి కి మనమందరం ఋణపడి వుంటామని అన్నారు.కావున వచ్చే ఎన్నికల్లో మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని, కామేశ్వరి, జోనల్ కమిషనర్లు ఆర్.జి.వి క్రిష్ణ, విజయ లక్ష్మీ,యూ సీ డీ - పీ డీ పాపునాయుడు,ఏ పీ డీ లు పద్మావతి, దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద్,ఆళ్ల లీలావతి & శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,ౖ ఽ.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, కిరణ్ రాజు, అంబటి శైలేష్, జి.వి రమణి,కృష్ణారావు మాస్టర్,జిల్లా నాయకులు ఆళ్ల శివగణేష్,కె.వి బాబా, బి.రాధ, వార్డు ఇంచార్జు నీలి రవి,పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాస్,సీనియర్ నాయకులు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, జేసీఏస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, సీ ఓ లు,ఆర్ పీ,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి నినాదం.. బడ్జెట్ విధానం

టాప్ సోలార్ పథకం కింద దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు అందజేస్తామని ప్రకటించారు. టెక్నాలజీ అంటే చెవి కోసుకునే యువత స్టార్ట్‌పలను ప్రారంభించేందుకు చేయూత ఇస్తామని, తక్కువ వడ్డీకి లేదా వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చేందుకు లక్ష కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఐదు ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే, మహిళల ఆరోగ్యంపై నిర్మల ప్రత్యేకంగా దృష్టి సారించారు. 9-14 ఏళ్ల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ టీకా వేసేందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకొస్తామని ప్రకటించారు. మాతా శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెబుతూనే.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అంగన్వాడీలు, ఆశాలకూ విస్తరించారు. మహిళలను లక్షాధికారుల (లాక్‌పతి దీదీ)ను చేసే పథకం కింద ఇప్పటికే కోటి మందిని లక్షాధికారులను చేశామని, రాబోయే ఐదేళ్లలో మరో తొమ్మిది కోట్ల మందిని చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మిస్తామని, మరిన్ని మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కేటాయింపులను 43 శాతం పెంచి 86 వేల కోట్లు చేశారు. ఎప్పట్లాగే రక్షణ బడ్జెట్‌కు పెద్దపీట వేశారు. గత బడ్జెట్‌తో పోలిస్తే 4 శాతం పెంచి రూ.6.2 లక్షల కోట్లు కేటాయించారు. ఇక, ప్రత్యక్ష, పరోక్ష పన్నులు సహా దిగుమతి సుంకాల్లో ఎటువంటి మార్పులు చేయలేదు. అయితే, స్టార్ట్‌ప్‌సకు ఇచ్చే కొన్ని రాయితీలు, సావరిన్ వెల్త్ బాండ్స్, పింఛను నిధుల్లో పెట్టే పెట్టుబడులకు ఇచ్చే రాయితీలు తదితరాలు వచ్చే ఏడాది మార్చి 31 వరకూ కొనసాగుతాయని తెలిపారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన 10 వేలుబీ 25 వేలలోపు వివాదాస్పద ఐటీ పన్ను డిమాండ్లను రద్దు చేశారు. తద్వారా, కోటి మందికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. విద్యుత్తు వాహన వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పిన నిర్మల.. అందుకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణను మాత్రం బడ్జెట్లో ప్రకటించలేదు. సరికదా.. ఫేమ్ పథకం బడ్జెట్‌నూ 44 శాతం కోత కోశారు.

**మూలధన వ్యయానికి పెద్దపీట**

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యలోటును అదుపులో ఉంచడమే తమ ముందు ఉన్న ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బడ్జెట్లో ఆ దిశగానే అడుగులు వేశారు. ఇందులో భాగంగా మూలధన వ్యయం పెంపునకు పెద్దపీట వేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మూలధన వ్యయాన్ని భారీగా 11.1 శాతం పెంచి రూ.11,11,111 కోట్లు కేటాయించనున్నట్లు ప్రకటించారు. తద్వారా, ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన పుంజుకుంటాయని సంకేతాలు ఇచ్చారు. అయితే, గత ఏడాది రూ.10 లక్షల కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చు చేస్తామని చెప్పినా.. రూ.9.5 లక్షల కోట్లకే పరిమితం కావడం గమనార్హం. రాష్ట్రాలకు కూడా మూలధన వ్యయం పెంచేందుకు ఈ ఏడాది రూ.1.3 లక్షల కోట్ల మేరకు వడ్డీ లేని రుణం కల్పిస్తామని, వికసిత్ భారత్ యాత్రలో భాగంగా సంస్కరణల అమలుకు రాబోయే 50 ఏళ్లలో మరో రూ.75 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను రాష్ట్రాలకు అందిస్తామని వెల్లడించారు. ఆర్థిక కార్యకలాపాల్లో బలమైన వృద్ధి కారణంగా రెవెన్యూ వసూళ్లు పెరిగాయని, గత ఏడాది డిసెంబరుకు జీఎస్టీ వసూళు రూ.1.65 లక్షల కోట్లు ఉన్నాయని వివరించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.47.77 లక్షల కోట్ల మేరకు ఆదాయం లభిస్తుందని, ఇందులో కేవలం పన్ను రాబడులే రూ.26.99 లక్షల కోట్లు ఉంటాయని అంచనా వేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇవి రూ.30 లక్షల కోట్లు ఉంటాయని తెలిపారు. ఫలితంగా, సంక్షేమ పథకాలకు వ్యయాన్ని కూడా పెంచామని వివరించారు. గత పదేళ్లలో తీసుకున్న నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో పురోగతి చెందిందని గణాంక వివరాలతో సహా వివరించారు. 2023-24కు సవరించిన ఆర్థిక లోటు జీడీపీలో 5.8 శాతానికి చేరుకుందని చెప్పిన నిర్మల.. ఇది ఆర్థిక పటిష్ఠత దిశలో మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు నిదర్శనమని తెలిపారు. వచ్చే ఏడాది కూడా ఆర్థిక లోటును తగ్గించి జీడీపీలో 5.1 శాతానికే పరిమితం చేస్తామని చెప్పారు. మార్కెట్ రుణాలు గత ఏడాది కంటే తక్కువగా ఉంటాయని, వీటిని మరింత తగ్గిస్తామని అంటూనే.. నికర మార్కెట్ రుణాలు రూ.11.75 లక్షల కోట్లు ఉండవచ్చునని తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి ఇది స్వర్ణయుగమని, 2005-14తో పోలిస్తే 2014-23లో రెట్టింపు ఎఫ్‌డీఐలు లభించాయని, ఈ ఐదేళ్లలోనే 596 బిలియన్ డాలర్ల (రూ.4,172 వేల కోట్లు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశానికి వచ్చాయని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వాస్తవ జీడీపీ 7.3 శాతం ఉంటుందని అంచనా వేశారు. 2027 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ సహా పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేశాయని చెప్పారు.

## సమ్మిళిత, సృజనాత్మక నిర్ణయాలతో కూడిన మధ్యంతర బడ్జెట్...

మూలస్తంభాలైన యువత, పేదలు, మహిళలు, కర్షకులకు సాధికారత అవసరాన్ని బడ్జెట్ బలంగా చెప్పిందని, యువతకు ఉద్యోగాల సృష్టి జరుగుతుందని ప్రధాని తెలిపారు. మహిళలను లక్షాధికారులను చేసే 'లక్ పతి దీదీస్' పథకాన్ని 3 కోట్ల మందికి విస్తరించనున్నాం. పేదలకు మరో రెండు కోట్ల ఇళ్ల నిర్మాణాన్ని ప్రకటించాం. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆశా, అంగన్‌వాడి వర్కర్లు సైతం లబ్ధి పొందుతారు" అని మోదీ చెప్పారు.

## విశాఖ నుంచి బ్యాంకాక్, కౌలాలంపూర్‌లకు నేరుగా విమానాలు

కానుంది' అని పేర్కొన్నారు. విశాఖ విమానాశ్రయం ఇన్‌ఛార్జి డైరెక్టర్ రాజారామన్ మాట్లాడుతూ.. 'మార్చి 31 నాటికి విమానాశ్రయం రన్‌వే నవీకరణ పనులు పూర్తవుతాయని నౌకాదళ వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్ నుంచి డీజీ యాత్ర సదుపాయం ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. విమానాశ్రయంలో అదనంగా మరో 10 కౌంటర్లు ఏర్పాటుచేశాం' అని తెలిపారు.

### డాల్ఫిన్ హిల్స్ , యారాడ బీచ్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1: విశాఖ నగరంలో మిలాన్ 2024 కార్యక్రమాలు జరుగనున్న సందర్భంగా యారాడ ప్రాంతంలో డాల్ఫిన్ హిల్స్ , యారాడ బీచ్ ప్రదేశాల నందు పరిశుభ్రతా పనులు చేపట్టాలని జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కే.ఎస్. విశ్వనాథన్, నేవెల్ కమాండర్ సివిల్ మిలిటరీ లైసెన్ ఆఫీసర్ కిషోర్ తో కలిసి యారాడ ప్రాంతంలో డాల్ఫిన్ హిల్స్ వై జంక్షన్, లైట్ హౌస్ , డాల్ఫిన్ కోవ్ పాయింటు నుండి బీచ్ వరకు మెట్ల మార్గం, బీచ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిలాన్ 2024 సందర్భంగా 50 దేశాల ప్రతినిధులు, అతిథులు, నేవెల్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన నున్నందున యారాడ లో గల డాల్ఫిన్ హిల్స్ నుండి యారాడ బీచ్ వరకు హెల్త్ ట్రెక్, యోగా, అతిధులకు ఆతిథ్యం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆయా ప్రదేశాలలో పారిశుద్ధ్యం నిర్వహణను చేపట్టి త్వరితగతంగా సంబంధిత పనులను పూర్తి చేయాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో గల యారాడ, బీచ్ ప్రాంతాల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

## అచ్యుతాపురం ఎంపీడీవోగా సురేష్ కుమార్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : నూతన ఎంపీడీవో గా సురేష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు . ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ కుమార్ శ్రీకాకుళం నుండి బదిలీపై వచ్చారు . ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన విజయలక్ష్మి తూర్పుగోదావరి జిల్లా బదిలీపై వెళ్లారు .

# గంటా వాస్తవాలు మాట్లాడాలి

- స్టీల్ ప్లాంట్ కోసం గంటా రాజీనామా ఓ బూటకం
- ఓట్లు వేసి గెలిపించిన 'ఉత్తర' ప్రజలను అవమానపరుస్తున్నారు
- స్థానిక నాయకత్వానికి చట్టసభల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించాలి
- విశాఖ నవ నిర్మాణ సమితి అధ్యక్షులు తోట రాజీవ్ డిమాండ్



ద్వారకానగర్(విజయభాను న్యూస్): మాజీ మంత్రి,విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుట్ర రాజకీయాలకు స్వస్తి పలికి, వాస్తవాలు మాట్లాడాలని విశాఖ నవనిర్మాణ సమితి అధ్యక్షులు తోట రాజీవ్ హితవు పలికారు. ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ రాష్ట్ర ప్రజానీకానికి గంటా కుట్ర రాజకీయాలు తెలియనివి కాదన్నారు. నిరంతరం అధికార పార్టీలోకి వెళ్లడం కోసం పార్టీ లైన్ ని వీడి అమరావతి వద్దు. మూడు రాజధానులు ముద్దు అని ప్రకటించి విశాఖపట్నంకి ఏదో లబ్ది జరుగుతుందని చూపించి, దొంగ ప్రేమ నటిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రాజీనామా చేస్తున్నానని ప్రకటించడం ఓ బూటకమని విమర్శించారు. టికెట్ ఇచ్చిన పాపానికి నిరంతరం ఆ పార్టీని అవమాన పరుస్తూ, ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలను, విశాఖ నార్త్ తల్లిని కించపరుస్తూ మద్దతు పలికి గెలిపించిన నాయకుల పరపతిని అగౌరపరిచారని గంటాపై విరుచుకుపడ్డారు. నిజంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ కొరకు మీకు చిత్తశుద్ధి ఉండి ఉంటే దానికి సొంత గనులు కేటాయింపు కోసం బీజేపీతో పొత్తుతో అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని ప్రశ్నించారు. కేవలం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా విశాఖపట్నం నగర అభివృద్ధి కోసం కానీ నగర నవ నిర్మాణం కోసం కానీ ఏ రోజు ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు.

అనేక పర్యాయాలుగా విశాఖ ప్రజల ఓట్లు తీసుకొని ఎమ్మెల్యే అయ్యి మంత్రివర్గంలో చేరి ఎన్ని స్కాములు చేశారో ఈ జిల్లా వాస్తవ్యులకు తెలిసిందేనన్నారు. ఆనాడు ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కుటుంబ సభ్యులు ఉద్యోగుల ట్రాన్సర్లు పోస్టింగు కొరకు అవినీతి చేసిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. ప్రతిసారి కొత్త నియోజకవర్గం ఎంచుకొని అక్కడ నాయకులని మోసం చేస్తూ వాళ్ల పరపతిని వాడుకుంటూ తరువాత వారి మీద బురదజల్లే కార్యక్రమం చేయడం వాస్తవం కాదా అన్నారు. ఒక మంత్రిగా ఒక ఎమ్మెల్యేగా ఏనాడైనా విశాఖ నగర అభివృద్ధి కోసం కానీ నిర్మాణం కోసం గానీ చట్టసభల్లో మాట్లాడారా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి గెలిచిన తర్వాత గత నాలుగు సంవత్సరముల తొమ్మిది నెలలో ఎన్నిసార్లు చట్టసభలకు వెళ్లారని అడిగారు.

ఎందుకు చట్టసభల ఎన్నికల మీద అంత ఆరాటం ఎక్కడి నుంచో వచ్చిన గంటాకు విశాఖపట్నం వాస్తవ్యులు అనేక పర్యాయాలు చక్కటి అవకాశం ఇస్తే ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేశారన్నారు. ఇటీవలే గంటా శ్రీనివాసరావు ఉచ్చరిస్తున్న కొన్ని పదజాలాలు చిత్తశుద్ధితో, నిజాయితీ, త్యాగాలు అనే పదాలు మీ నోటి నుండి వినబడడం చాలా హాస్యాస్పదంగా ఉందని, దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని ఎద్దేవా చేశారు. మీ స్వలాభం కొరకు మీ చుట్టూ ఉన్న ధనవంతులు, సంపన్నుల లాబీయింగ్ కొరకు ఏదైనా పదవి కావాలనుకుంటే రాజకీయ బ్రోకర్ పదవిని అధికార పూర్వకంగా ఆయా పార్టీలకు మీకు ఇవ్వాల్సిందిగా కోరతామని వ్యాఖ్యానించారు. అన్ని రాజకీయ పార్టీలకు తమ మొదటి డిమాండ్ గా స్థానిక నాయకత్వానికి చట్టసభల ఎన్నికల్లో ప్రాధాన్యత కలిగించాల్సిందిగా తోట రాజీవ్ కోరారు. లేనిపక్షంలో ఈసారి స్థానిక నాయకులు, ప్రజల ఆగ్రహాన్ని చవి చూడబోతారని హెచ్చరించారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలకు తమ రెండవ డిమాండ్ గా ఇలాంటి కుట్రపూరిత స్వార్థ వలస రాజకీయ నాయకులకు చట్టసభల ఎన్నికల్లో పరిగణలోకి తీసుకోవద్దని, తీసుకుంటే రాజకీయ పార్టీలకే చెరువుకోలేని కళంకంగా ఈ విశాఖ ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. తక్షణమే గంటాపై దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికార పార్టీని కోరారు. అదేవిధంగా గంట మీద సిట్ ఇచ్చిన నివేదికని బహిర్గతం చేసి, తక్షణమే దానిమీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గొల్లకోట వెంకటసుబ్బారావు, గంట్ల శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## లారాస్ లాబ్స్ కంపెనీ సేవలు అభినందనీయం

### అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ



పరవాడ:- లారస్ ల్యాబ్స్ కంపెనీ సేవలు ఎంతో అభినందనీయమని అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ పేర్కొన్నారు..లారస్ ల్యాబ్స్ కంపెనీ, జె.ఎన్ ఫార్మాసిటీ, పరవాడ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అనకాపల్లి జిల్లా పోలీసులకు బొలెరో నియో వాహనాన్ని కంపెనీ ప్రతినిధులైన ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ హ్యూమన్ రిసోర్సెస్ సిహెచ్.నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఎస్.శ్రీనివాసరావు లు జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ ఐపీఎస్ చేతుల మీదుగా బొలెరో నియో వాహనాన్ని పరవాడ సబ్ డివిజన్ ఆఫీసు వద్ద అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కంపెనీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ వాహనంతో పారిశ్రామిక ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించడం, రోడ్డు భద్రత తదితర ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పి కె.వి.సత్యనారాయణ, ఏ.అర్ డిఎస్పి పి.నాగేశ్వరరావు పరవాడ ఎస్.హెచ్.ఓ బాలసూర్యరావు, ఏ ఆర్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు,సతీష్ పరవాడ సబ్ ఇన్స్పెక్టర్లు మల్లేశ్వరరావు, సురేష్, శ్యామల రావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 45 లీటర్లు తో ఇద్దరు మహిళల అరెస్టు



సాలూరు విజయభాను న్యూస్ ఫిబ్రవరి 1 : పట్టణ పరిధిలో రెల్లి వీధిలో మాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం వేరు వేరు చోట్లు ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. సిఐ జి డి బాబు ఆదేశాల ప్రకారం పట్టణ ఎస్ఐ కేవీ సురేష్ వారి సిబ్బంది రెల్లి వీధిలో తనిఖీలు నిర్వహించగా వేర్వేరు చోట్లలో ఇద్దరు మహిళలు వద్ద 45 లీటర్లు నాటు సారాతో పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు వారు రిమాండ్ విధించగా వారిని జైలుకు పంపించడం జరిగినది అని ఎస్ఐ కెవి సురేష్ తెలిపారు. వీరితోపాటు మహిళా పోలీసులు, పోలీసులు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. ఇటువంటి అసంఘిక కార్యక్రమాలు చేయవద్దని వారికి తెలియ జేసినప్పటికీ మరల అదే వృత్తిలో ఉంటూ చట్ట వ్యతిరేక పనులు చేస్తున్నారని వీరిపై ఇకమీదట కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## త్వరితగతిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ

- విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి కలెక్టర్ హామీ



విశాఖపట్నం(విజయభాను న్యూస్): జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ త్వరితగతిన జరుగుతోందని జిల్లా కలెక్టర్ మల్లికార్జున వెల్లడించారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తుందని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం లో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జున కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గం గురువారం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల దరఖాస్తుల ప్రాథమిక వెరిఫికేషన్ పూర్తయ్యిందని చెప్పారు. అర్హత గల ప్రతీ జర్నలిస్టు కీ న్యాయం జరుగుతుందని అన్నారు. వీలైనంత వేగంగా ఈ ప్రక్రియను పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ముందే ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం సొసైటీ కార్యవర్గ సభ్యులు నూతనంగా భాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ను కలసి వీలైనంత వేగంగా స్థలాన్ని ఫైనలైజ్ చెయ్యాలని కోరారు. సొసైటీ విజ్ఞప్తి పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు జి. జనార్ధన రావు, అధ్యక్షులు బి. రవికాంత్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు పీఏ రావు,బొప్పన రమేష్,సహాయ కార్యదర్శిలు పి.శ్రీనివాస రావు,బందరు శివప్రసాద్, ఎం.చిట్టి బాబు, అనురాధ, సీనియర్ జర్నలిస్టు శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నూతన ఎంపీడీవో గా ఎన్. కీర్తి స్పందన బాధ్యతలు స్వీకరణ

పరవాడ :-పరవాడ నూతన ఎంపీడీవో గా ఎన్ కీర్తి. స్పందన గురువారం బాధ్యతలు స్వీకరించారు.. ఈమె ఈస్ట్ గోదావరి జిల్లా రామచంద్రపురం ఎంపీడీవో గా విధులు నిర్వర్తించి సాదారణ బదిలీలో భాగంగా పరవాడకు విచ్చేశారు.. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవో గా విధులు నిర్వర్తించిన హేమ సుందర్ రావు ఈస్ట్ గోదావరి బదిలీపై వెళ్లారు..



## గ్రేటర్ జోన్ 8లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- నిద్రవస్థలో టౌన్ ప్లానింగ్ అధికారులు



మురళీనగర్ (విజయభాను న్యూస్):: గ్రేటర్ విశాఖ జోన్ -8పరిధిలో గల 90వ వార్డు విమాన్ నగర్ ప్రాంతంలో 9వ నెంబర్ లైన్ లో రోడ్డును ఆక్రమించి, డ్రైనేజీ వ్యవస్థకు సైతం దారి లేకుండా, ఐదు అడుగులు కూడ లేని నందులో కాలువలకు సైతం దారి లేకుండా ఉన్న చిన్నపాటి సందును సైతం ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. విమాన్ నగర్ లైన్ నెంబర్ -9లో నివసిస్తున్న ప్రజానీకం అందరికి రాకపోకలకు ఇదే రహదారి ఉండడం వలన అక్రమణ చేసి చేపడుతున్న నిర్మాణం పట్ల గ్రామస్తులు పెద్ద ఎత్తున్న ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంత చక్కగా రోడ్డు,కాలువలు ఆక్రమణలు చేసి ఇంతటి పెద్ద నిర్మాణం జరుగుతున్నపటికి కనీసం టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయం అధికారులు గాని మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అయితే గతంలో ఇదే నిర్మాణం విషయంలో మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమం అని నిర్ధారించి అక్రమ నిర్మాణం తొలగించారు. అప్పటి అక్రమం ఇప్పుడు సక్రమం అయ్యిందా అని గ్రామస్తులు పెద్ద ఎత్తున్న నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు సైతం తుంగలో తొక్కుతూ అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా అధికారులు వ్యవహరించడంతో అక్రమదారులుపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిద్ర మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు.



## గ్రామపెద్దలు సమక్షంలో ఊర చెరువుకు సర్వే



పరవాడ :పరవాడ గ్రామంలో శివారు లో ఉన్న ఊర చెరువును గ్రామ పెద్దలు సహకారం తో రైతులు సమక్షంలో సర్వ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వ చేయించి బౌండరీ లు ఫిక్స్ చేసి కొన్ని చానెల్స్ ద్వారా ఫార్మా కంపెనీ వ్యర్థ రసాయనాలు రాకుండా వుండటకు ఊర చెరువు సరిహద్దులు ను మార్చడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సీ ఇ సీ సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పల నాయుడు, వార్డు మెంబెర్ లు పైల హరీష్, గండి ఈశ్వరరావు, ఇరిగేషన్ ఏ ఇ రాం లక్ష్మణ్ , గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు ,ప్రభుత్వ సర్వేయ్యర్లు మణికంఠ, సాయి, చిరంజీవి, ఊర చెరువు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి ఆలయానికి 25 వేల రూపాయలు విరాళం



పరవాడ:- పరవాడ మండలం పెద ముషడివాడ పంచాయతీ పరిధిలో గండివాని పాలెం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి 25 వేలు రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేసి ఆంజనేయ స్వామి వారి మీద భక్తిని చాటుకున్నారు.. గండి వాని పాలెం జన సైనికుడు కర్ణం నర్సింగరావు అభ్యర్థన మేరకు ఈ ఆలయానికి తన వంతు సహకారం అందించామన్నారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రమాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి కనకరాజు,రాజు తదితరులు పాల్గొన్నారు..

# విజయభాను సంపాదకీయం

## పాక్ ప్రజాస్వామ్య ప్రహసనం

మరో ఎనిమిది రోజుల్లో దేశంలో ఎన్నికలు. ఆరు నెలలుగా జైలులో ఉన్న మాజీ ప్రధాని. అవినీతి ఆరోపణలతో కటకటాల వెనక ఉన్న ఆయనపై... రెండు రోజుల్లో మరో రెండు కేసుల్లో వేర్వేరుగా 10 ఏళ్ళు, 14 ఏళ్ళ శిక్షలు. కనీసం మరో పదేళ్ళ పాటు ప్రభుత్వహోదా ఏదీ నిర్వహించనివ్వని నిషేధం. పార్టీ ఎన్నికల చిహ్నానికి కూడా తిరస్కరణ. మాజీ ప్రధాని గారి పార్టీ వైపు మొగ్గకుండా యువతరానికి హితోపదేశాల ఊదరగొడుతున్న ఆర్మీ ఛీఫ్. ఇలాంటి నాటకీయ పరిణామాలు ఒక్క పాకిస్తాన్‌లోనే సాధ్యం. గతంలోనూ ఆ దేశంలో మాజీ ప్రధానులు పలువురు ఇలానే న్యాయ విచారణలు, జైలుశిక్షలు ఎదుర్కోవాల్సి రావడం గమనార్హం. నమ్మలేని ఈ న్యాయవిచారణల ద్వారా నేతల్ని బరిలో లేకుండా చేసే సిగ్గుమాలిన రాజకీయ దుస్సంప్రదాయం పాకిస్తాన్‌లో దీర్ఘకాలంగా ఉన్నదే. దాదాపు 14 వేల కోట్ల డాలర్ల అప్పులో కూరుకుపోయి, ఏటా ఆహార ధరలు 38.5 శాతం మేర పెరుగుతూ, ఆసియాలోనే అత్యధిక ద్రవ్యోల్బణంతో సామాన్యులు సమరం చేస్తున్న పొరుగుదేశానికి ఇది ఏ రకంగానూ మేలు కాదు.

దేశరహస్య పత్రాలను లీక్ చేశారనే కేసులో కోర్టు మంగళవారం ఇమ్రాన్‌కు పదేళ్ళ జైలుశిక్ష ప్రకటిస్తే, మర్నాడే బుధవారం ప్రభుత్వ కానుకల అక్రమ విక్రయం (తోషాఖానా) కేసులో ఆయనకూ, ఆయన భార్యకూ కూడా చెరొక 14 ఏళ్ళ కారాగారవాస శిక్ష వేసింది. 150 కోట్ల రూపాయల జుల్మానా చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఏమైనా, 2022 ఏప్రిల్‌లో ప్రత్యర్థుల చేతిలో పదవీచ్యుతుడైన ఇమ్రాన్ ఇప్పటికే అవినీతి ఆరోపణలపై మూడేళ్ళ జైలుశిక్ష అనుభవిస్తున్నారు.

ఎన్నికలు అతి దగ్గరలో ఉండగా ఈ తీర్పులు, శిక్షల ప్రకటన యాదృచ్ఛికం అనుకోలేం. ఇప్పటికే పదేళ్ళ పాటు అన్ని రకాల ప్రభుత్వ పదవులకూ తమ నేతను అనర్హుణ్ణి చేసిన శక్తులు ఆయన భవిష్యత్ రాజకీయ కార్యాచరణకూ బ్రేకులు వేయదలిచారని ఇమ్రాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్%--%ఎ%--%ఇన్సాఫ్ (పీటీఐ) ఆరోపిస్తోంది. తాజాగా శిక్షలు పడ్డ రెండు కేసుల్లోనూ తమ వకీళ్ళు పాకిస్తాన్ హైకోర్ట్‌కు అప్పీల్ చేశాక కథ కొత్త మలుపులు తిరగవచ్చని ఆ పార్టీ ఆశ.

రావల్పిండిలోని అడియాలా జైలులో 9 బై 11 అడుగుల పరిమాణంలోని చిన్న జైలు గదిలో గడచిన ఆగస్టు నుంచి గడుపుతూ, హింసాకాండ నుంచి తీవ్రవాదం దాకా సుమారు 180కి పైగా ఆరోపణలను ఎదుర్కొంటున్నారు 71 ఏళ్ళ ఇమ్రాన్. కేసులు, కోర్టులు, శిక్షలతో సంబంధం లేకుండా ఆయనకు ఇప్పటికీ ప్రజాదరణ మెండుగా ఉంది. ఎన్నికల చిహ్నమైన క్రికెట్ బ్యాట్‌ను సైతం ఈ అంతర్జాతీయ క్రికెటర్ పార్టీకి దూరం చేశారు. ఎదురుదెబ్బ తగిలినా, జనంలో ఆయన పట్ల సానుభూతి, సానుకూలత ఆ పార్టీ అభ్యర్థులకు కాస్తంత సాంత్వన.

వారు గెలిచినా ఇండిపెండెంట్ల కిందే లెక్క. అసలు చిక్కంతా ఇతర ప్రధాన రాజకీయ పార్టీలతో కలసి సైనిక వ్యవస్థ ఆడుతున్న అధికార క్రీడతోనే! తెర వెనుక చక్రం తిప్పే పాక్ సైన్యం కొన్ని నెలలుగా వేలాది పార్టీ కార్యకర్తల్ని అరెస్టు చేసింది. సుదీర్ఘ విచారణల దెబ్బతో డజన్లకొద్దీ పార్టీ నేతలు రాజీనామాలు చేశారు. ప్రధాన స్రవంతి మీడియాలో ఇమ్రాన్ పేరు నిషేధించారు. ఇమ్రాన్ ప్రత్యర్థులకు కలిసొచ్చేలా నియోజక వర్గాల సరిహద్దుల్ని తిరగరాశారు. చివరకు ఆయన నామినేషన్ పత్రాలను తిరస్కరించారు.

మాజీ ప్రధాని 74 ఏళ్ళ నవాజ్ షరీఫ్‌కు మాత్రం తెర వెనుక అండ పుష్కలం. అచ్చం ఇమ్రాన్ లానే అవినీతి ఆరోపణలతో 2017లో ఆయన పదవీచ్యుతుడయ్యారు. పదేళ్ళ జైలుశిక్ష పడింది. కానీ, వైద్య చికిత్సకంటూ 2018లో బెయిల్ మీద లండన్ వెళ్ళిన ఆయన తప్పించుకొని ప్రవాసంలో కాందిశీకుడిగా గడిపారు. చివరకు గత అక్టోబర్ 21 పాక్‌కు తిరిగొచ్చారు. వస్తూనే జైలుశిక్ష రద్దయింది. రాజకీయాల నుంచి జీవితకాల నిషేధమూ ఎత్తేశారు. నాలుగోసారి ప్రధాని పీఠానికై పోటీ చేస్తున్న ఆయనకు గతంలో మూడుసార్లు ఆయనను గద్దె దింపిన సైన్యమే మళ్ళీ సాయంగా నిలవడం పాక్ రాజకీయ వైచిత్రికి తార్కాణం.

ఇవన్నీ చూశాకే ఈ ఎన్నికలలో ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలుండవని విశ్లేషకులు తీర్మానించేశారు. పాక్ ఓటర్లలో 40 శాతం మంది నిరక్షరాస్యులే. అయి తేనేం, ప్రజానీకానికి సైతం ఎన్నికల ప్రక్రియపై భ్రమలు ఎంతగా తొలగిపోయాయంటే, బరిలో మిగిలిన పార్టీల ప్రచారానికి సైతం స్పందన అంతంత మాత్రమే. అయితే, ఇమ్రాన్‌కు కోర్టు శిక్షలతో పాక్‌లో రాజకీయంగా చీలిక పెరగవచ్చు. అస్థిరత హెచ్చి, ప్రజాస్వామ్య ప్రక్రియకే ప్రమాదం రావచ్చు. రేపు ఫలితాలు వెలువడిన తర్వాతా దేశంలో సుస్థిరత నెలకొనే అవకాశాలు అత్యల్పం.

పాక్ అధికార వ్యవస్థపై సైనిక యంత్రాంగపు క్రీనీడ విస్తరించి, ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియను పూర్తిగా బలహీనపరిచింది. సైనికాధికారులు తమ పరిధిలోకి ఏ మాత్రం రాని రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ నుంచి మతం, విదేశాంగ విధానం దాకా విద్యార్థులతో ముచ్చటిస్తుండడమే అందుకు మచ్చుతునక. అన్ని రకాలుగా సందేహాస్పదమైన ఈ ఎన్నికల ద్వారా, సైనిక వ్యవస్థ అండతో వచ్చే బలహీన పౌరప్రభుత్వం రేపు పరిపాలన ఎంత అందంగా చేస్తుందో ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. పాక్ ఆర్థిక, జాతీయ భద్రతా రంగాల్లో దాని పని తీరు ఏమంత గొప్పగా ఉంటుందో వివరించనక్కర లేదు.

దేశాన్ని సక్రమ మార్గంలో నడిపించడమెలాగో తమకు తెలుసని గతంలో అప్పటి పాక్ ఆర్మీ ఛీఫ్ జనరల్ జావేద్ బజ్వా ఒక సిద్ధాంతం చెబితే, ఇప్పుడు జనరల్ ఆసిమ్ మునీర్ సిద్ధాంత ప్రవచనం చేస్తున్నారు. వెరసి, ఈ ఫిబ్రవరి 8 నాటి ఎన్నికలు చివరకు ఓ తంతుగానే మారడం ఖాయం. బాహాటంగా పగ్గాలను సైన్యం చేత పట్టకున్నా, పేరుకు ఎన్నికైన పౌర ప్రభుత్వాన్ని స్వేచ్ఛగా పనిచేయనిచ్చే పరిస్థితి మాత్రం ఉండదనేది నిస్సందేహం.

# డైరీ ఉద్యోగుల పక్షపాతి స్వర్గీయ ఆడారి

**- స్వర్గీయ ఆడారి తులసిరావు జయంతి సందర్భంగా డైరీలో మెగా వైద్య, రక్తదాన శిబిరం**



నాతయ్యపాలెం(విజయభాను న్యూస్): విశాఖ డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసి రావు జయంతి సందర్భంగా విశాఖ డైరీ లో నిర్వ హించిన మెగా వైద్య శిబిరం మరియు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని విశాఖ డైరీ ఎండి ఎస్ వి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు డైరీ ఉద్యోగులు పక్షపాతి ఆడారి తులసి రావుని కొని యాడారు ప్రతి ఒక్క రైతు ఆర్థికంగా ఎదిగి సంక్షేమంగా ఉండాలన్న తపనతోనే ఎప్పుడు ఆడారి తులసి రావు ఆలోచన చేసేవారు అన్నారు ఈ సందర్భంగా ఉద్యోగులు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ విజయ రావు,ప్లాంట్ జిఎం వెంకట్,మార్కెటింగ్ జిఎం,పి.ఆర్. ఓ గోవింద్,ఆర్ & ఏసీ ఇంచార్జి ఎమ్మెస్ నాయుడు,పీ & ఏ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు, వి విజయసాయి రెడ్డి ని స్థానిక విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైఎస్ఆర్సిపి మహిళా జోనల్ ఇంచార్జ్, ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి

# ఈ నెల 4న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశం

**– ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు వెల్లడి**




విశాఖపట్నం(విజయభాను న్యూస్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశం ఈ నెల 4న నగరంలో నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు తెలిపారు. రామాటాకీస్ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ న్యాయవాది పతివాడ వెంకట గిరిధర్ తో కలిసి మాట్లాడుతూ సదస్సు వివరాలను వెల్లడించారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దళిత బహుజన, మైనార్టీలను ఒక రాజకీయ వేదికపై సమీకరించడానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిర్మించిన పార్టీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అని పేర్కొన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించే దిశగా ఆర్పిఐ కృషిచేస్తుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ నెల 4న ఉత్తరాంధ్ర జిల్లాల దళిత బహుజనుల, మైనార్టీల, ముఖ్య కార్యకర్తల బహిరంగ సదస్సు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.ఈ సదస్సులో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు.అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు బి.గౌతమ్ బాబు, ఆర్. సరస్వతి, ఆచార్య ప్రసాద్, బీసీ నాయకులు హనుమంతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమకవి సమయం

## శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావధి మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

సప్తమి ఉ. 11.29 స్వాతి రా. 1.49
స్వాతి రా. 1.49 ఉ.శే.వ. 7.52వ

శుక్రవారం 02-02-2024

a **మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం౦మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# రాజాం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి

- సాహిత్య సదస్సులతో అలరిస్తున్న రాజాం రచయితలవేదిక..
- ఇటీవల జరిగిన జాతీయ సాహిత్య సదస్సుతో మరింత పేరు

రాజాం ( కల్లేపల్లి శ్రీనివాసరావు ) బొబ్బిలి తాండ్ర పాపారాయుని వీర చరిత్ర కలిగిన రాజాం నేటి ఆధునిక కాలంలో ప్రముఖ పారిశ్రామికవేత్త జీఎంఆర్ తో ఓ పేరు తెచ్చుకుంది. ఇటు జీఎంఆర్ ఐటీ, అటు కేర్, మరో వైపు అమృత హాస్పిటల్ వంటి ఎంతో విలువైన విద్య, వైద్య సంస్థలు రాజాంలో వెలిసి చుట్టు పక్కల ప్రాంతాల్ని ఆకర్షిస్తున్నాయి. ఇదంత ఒక ఎత్తైతే రాజాంలో 108 నెలలు క్రితం ఏర్పడిన రాజాం రచయితల వేదిక ఇంతింతై దేశంలోనే ఖ్యాతిగడించే స్థాయికి చేరింది. రారవే నిర్వహాకుల అంకుటిత కృషి, బృంద సభ్యుల నిర్విరామ కార్యక్రమాలు రారవేని రాజాంకు రాజాగా మార్చాయి. ఈ రారవే సాహిత్య వేదికగా మారి ప్రతీ నెల చివరి ఆదివారం కొత్త కవులను, అభిమానులను అలరిస్తుంది. ఇందులో బాగంగా రాజాం పట్టణంలో నిన్నటి ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమీ, రాజాం రచయితల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో అబ్బూరి వరదరాజేశ్వరరావు శతజయంతి ఉత్సవ సదస్సు జరిగింది. రా రావే గత తొమ్మిదేళ్లుగా సాగిస్తున్న సాహిత్య గమనంలో ఇదొక గొప్ప మేలి మలుపుగా మారింది. రాజాం పట్టణానికి సాహిత్యంలో జాతీయ స్థాయి గుర్తింపు నిచ్చిన సదస్సు ఈ కార్యక్రమం. అట్టి ఘన సాహిత్య కార్యక్రమాన్ని మీ కళ్ళ ముందుంచే ప్రయత్నమే ఇది సభ ప్రారంభానికి ముందరే వరదరాజేశ్వరరావు చిత్రపటానికి సాహిత్య అకాడమీ తెలుగు భాగం కన్వీనర్ సి మృణాళిని తెలుగు విభాగపు సలహాదారు చింతకింది శ్రీనివాసరావు రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు రంగనాథం తదితరులు అబ్బూరి వరదరాజేశ్వరరావు చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు ప్రఖ్యాత రచయిత తానా అవార్డు గ్రహీత సాహిత్య అకాడమీ తెలుగు విభాగ సలహాదారుడు చింతకింది శ్రీనివాసరావు స్వాగత ఉపన్యాసంతో పద్ధతిగా ఉదయం 10 గంటలకే తొలి సమావేశం ప్రారంభమైంది.

శ్రీనివాసరావు మాట్లాడుతూ వరదరాజేశ్వరరావు గత జన్మలో రాజాంలోనే పుట్టారేమో అని అన్నారు. రాజాం రచయితల వేదిక ఉత్తమ అక్షర వేదిక అని ప్రశంసించారు. ఈ వేదికను తొమ్మిదేళ్లుగా నిర్విఘ్నంగా నిర్వహించడం ఒక గొప్ప చరిత్ర అని ఉద్ఘాటించారు. రాయరత్న మంజూష వంటి ఉత్తమ గ్రంథాలను రచించిన గార రంగనాథం ఈ వేదిక ద్వారా సాహిత్యానికి అజరామరమైన సేవ చేస్తున్నారని ప్రశంసించారు. అధ్యక్షోపన్యాసంలో అబ్బూరి వ్యాఖ్యాత, తాత్వికుడు, చమత్కారి, పద్యకవి,నాటక రచయిత, విషాదజీవి అని ఆయన వ్యక్తిత్వాన్ని, సాహిత్య వ్యక్తిత్వాన్ని కూడా విడమర్చి చెప్పారు. విశ్వనాథ సాహిత్యాన్ని విపరీతంగా



అభిమానించే వారని అన్నారు. వారు కవులను రచయితలను తయారు చేయడమే తప్ప, తాను రాసిన కవిత్వాన్ని కూడా ప్రజలకు తెలియజేయాలనే ఆకాంక్ష లేని వారిని అన్నారు.

గార రంగనాథ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ అబ్బూరి వరదరాజేశ్వరరావు కుటుంబం మూడు తరాల పాటు సాహిత్య సేవ చేసిందని చెప్పారు. శ్రీశ్రీకి అభ్యుదయ మార్గ నిర్దేశం చేసింది అబ్బూరి రాజేశ్వరరావు తండ్రి అబ్బూరి రామకృష్ణారావు అని వివరించారు. రాజేశ్వరరావు భార్య ప్రఖ్యాత కథా రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి అని తెలియజేశారు. తాను పుట్టిన రాజాం ప్రాంతంలోని ప్రఖ్యాత వ్యక్తులను స్మరిస్తూ వివరించారు. రెండవ సమావేశం 11:45 గంటలకు ప్రారంభం కాగా అధ్యక్షుడు ఆల్తి మోహన్ రావు అధ్యక్షుడుగా గంటేడ గౌరునాయుడు రచించిన 'అమ్మ ' పాటతో ప్రారంభించారు. ఇందులో అవధానుల మణిబాబు తొలి పత్రాన్ని సమర్పించారు. ఒక జీవితం తెలుసుకోవాలంటే వారితో పరిచయం ఉన్న వందలాది మందిని తెలుసుకోవాలని అన్నారు. అబ్బూరి బహుముఖీనమైన రచయితఅని పేర్కొన్నారు. తరువాత పిల్లా తిరుపతిరావు 'అబ్బూరి వ్యాస పరిమళం' అనే పత్ర సమర్పణ చేశారు. కవనకుతూహలం అనే పేరుతో 130 మందికి పైగా రచయితలను, వారి సాహిత్యాన్ని ఈ గ్రంథంలో పరిచయం చేశారని చెబుతూ, ఆయా సందర్భాలను వివరించారు. పొదిలాపు శ్రీనివాస్' వరదోక్తులు – సరదోక్తులు ' అనే శీర్షికతో పత్ర సమర్పణ చేశారు. వరద పదునైన విషయాన్ని సున్నితంగా చెప్పే వారని అంటూ, అలాంటి కొన్ని విషయాలను వివరిస్తూ, ఇవే సరదోక్తులు వరదోక్తులుగా మారాయి అని హాస్యస్ఫోరకంగా వాటిని వివరించారు. శాసపు సత్యనారాయణ నిర్వహణలో రెండవ సమావేశం పూర్తయింది మూడవ సమావేశం మధ్యాహ్నం 2.15గంటలకు పొట్నూరు కోటిబాబు నిర్వహణలో ప్రారంభమైంది. పద్యాలు, శ్లోకాలతో అబ్బూరి వారికి ఉన్న పరిచయంతో అధ్యక్షుడు ఒమ్మి రమణమూర్తి ఈ సమావేశాన్ని ఆ మూలాగ్రం ప్రాచీన పద్ధతిలో నడిపించారు. అబ్బూరి కవితా వరద అనే శీర్షికన కేంద్ర సాహిత్య అకాడమీ యువసాహితీ పురస్కార గ్రహీత బాలసుధాకర మౌళి మాట్లాడుతూ, అబ్బూరిది లయాత్మక కవిత అని విశ్లేషించి చెప్పారు. అబ్బూరి నాటక రచనల పై పత్ర సమర్పణ చేస్తూ, ముంజలూరి కృష్ణకుమారి నాటకం సమాహార కళ అని అన్నారు. ప్రపంచ యుద్ధం ఒక పక్క, స్వాతంత్రోద్యమం మరో పక్క మధ్య పద్య నాటకాల హోరు వినిపిస్తుండగా అబ్బూరి వరదరాజేశ్వరరావు సాంఘిక నాటకాలకు ప్రాణం పోశారని చెప్పారు. వీరు ప్రతిమా సుందరి, జోల పాటలు, మిమిక్రీ అనే నాటకాలు రాయగా, ప్రయోగాత్మక నాటక రచన వరద సొంతం అని అన్నారు .

మన సుఖదుఃఖాలు ప్రతిబింబాలుగా ఉండే నాటకాలను రచించారని, చీకటితో మాట్లాడే ప్రయోగాత్మక నాటక రచన వరద చేశారని వివరించారు. అబ్బూరి ఛాయల సమ్మేళనం అనే శీర్షికన సమ్మెట నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, వారి భార్య ఛాయాదేవి అతని అనంతరం అతని అముద్రిత రచనలు అన్నిటిని ఒక పెద్ద గ్రంథంగా ముద్రించడం విశేషమని ప్రశంసించారు. పెంకి చైతన్యకుమార్ నిర్వహణలో 4.15 గంటలకు ప్రారంభమైన సమాపన సదస్సుకు చింతకింది శ్రీనివాసరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని సమీక్షిస్తూ సభను నడిపించారు.

## చిట్టెంపాడు ఏజెన్సీలో పర్యటించిన పిఓ విష్ణు చరణ్



పార్వతీపురం విజయభాను న్యూస్ జనవరి 31 : పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి విష్ణు చరణ్ విజయనగరం జిల్లా ఎస్ కోట మండలం బొడ్డవర పంచాయతీ ఏజెన్సీలో చిట్టెంపాడు గిరిశిఖర గ్రామంలో బుధవారం పర్యటించారు. చిట్టెంపాడు గ్రామానికి చెందిన మాదల గంగమ్మ, ఆరు నెలలు వయస్సు గల చంటి బిడ్డ తీవ్ర అనారోగ్యం బారిన పడటంతో ఇటీవల మరణించారు. ప్రాజెక్టు అధికారి చిట్టింపాడు గ్రామానికి ద్విచక్ర వాహనంపై ప్రయాణించి, కొంత దూరం నడిచి వెళ్లి చేరుకున్నారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ కె. శివ కుమార్, వైద్య అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన కొత్త కమిషనర్



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం మున్సిపల్ కార్యాలయ కొత్త కమిషనర్ గా జె.రామప్పలనాయుడు విధుల్లో చేరారు. ఇక్కడ ఇన్చార్జ్ కమిషనర్ ఎంవీ నాగరాజు నుంచి బాధ్యతలు తీసుకున్న ఆయన గురువారం విధుల్లో చేరారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి బదిలీపై ఈయన ఇక్కడకు వచ్చారు. రాజాం అభివృద్ధిపై సమగ్రంగా దృష్టిసారిస్తానని అన్నారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తలే రాజేష్ ని, పార్టీ రాజాం పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావులను కలిసి. పట్టణంలో సమస్యలుపై ఆరాతీశారు.

## ఘనంగా పాలవలస పుట్టిన రోజు వేడుకలు



రాజాం (విజయభాను న్యూస్) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆయన నివాసం వద్ద పెద్ద ఎత్తున అభిమానులు ఈ వేడుకలు నిర్వహించారు. కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తలే రాజేష్, పార్టీ జిల్లా యువజన ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ పాలవలస పద్మావతి, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ నక్క వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గెలుపులో ప్రతీ కార్యకర్త సైనికుని పాత్ర పోషించాలి

- జనసేన టిడిపి కూటమి గెలుపునకు కృషి చేద్దాం - ఘనంగా విశాఖ జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశం
- మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ని గజమాలతో సత్కరించిన నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్





మద్దిలపాలెం(విజయభాను న్యూస్): పెదవాల్తేర్ రోడ్ లో గల పోలమాంబ కళ్యాణ మండపం లో జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశం పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలలో జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి గెలుపులో ప్రతి జన సైనికుడు కీలక పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి రాష్ట్ర, నగర, వార్డ్ కమిటీల లో కష్టపడి పనిచేసే వారికి కమిటీలలో స్థానం వుంటుందని హామీ ఇచ్చారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం విశాఖ లో టీడీపీ ,జనసేన కూటమి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని కోరారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో జనసేన పార్టీ కీలకమైందని, కింగ్ మేకర్ అని అన్నారు. సమావేశం అనంతరం జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ కొణతాల రామకృష్ణ కు ఘజమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలోరాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, జిల్లా జనసేన పార్టీ నాయకులు, ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా కో ఆర్డినేటర్ లు, వివిధ నియోజకవర్గాల ఇంఛార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు, కార్పొరేటర్ లు, 98 వార్డ్ ల అధ్యక్షులు, జనసేన వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.





# అమ్మేది ఎవరు కొనేది ఎవరు..!

- బదిలీ అయిన తహసీల్దార్ పై ఈ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న రాజకీయనాయకులు,
- అధికారులు రైతులుకు న్యాయం చేస్తారా లేక భూ యజమానులు కు న్యాయం చేస్తారా..!
- ఆన్ లైన్ లో ఉన్న మాజీ సైనికులు పేర్లు వెబ్ సైట్ లో తొలగించాలి..!
- గిరిజనల ప్రభుత్వ భూములు తో వ్యాపారం చేస్తే సాహించేది లేదు..!



అనంతగిరి, విజయభాను న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం సింగవరం రెవిన్యూ లో మళ్ళీ మొదలైంది భూములు గోల,మాభూముల్లో అడుగు పెట్టొద్దు అంటు సింగవరం రెవిన్యూ గ్రామ ప్రజలు మండల రెవిన్యూ అధికారులును,మాజీ సర్వీస్ మెన్ లకు సంబందించిన బంధువులుకు,మాభూముల్లో అడుగు పెడితే మేము ఎంత వరకు అయినా వెళ్లేందుకు వెనకాడేది లేదు అంటు అధికారులుకు,భూ స్వాములకు హెచ్చరిస్తూ భూముల్లో అడుగు పెట్టనివ్వకుండా చేసారు, గతంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లా ఉన్నాప్పుడు మాజీ సైనికులు కు సింగవరం రెవిన్యూ 22సర్వే నెంబర్ లో భూములు కేటాయిస్తే గ్రామ ప్రజలు పరిస్థితి ఏమిటి అని పెద్ద ఎత్తున ధర్నాలు,నినాదాలు చేసి ఉమ్మడి జిల్లా కలెక్టర్ సేసాద్రి,ఆర్డీఓ బాల సుబ్రహ్మణ్యం దృష్టిలో పెట్టి మాజీ సైనికులుకు ఎలాఇస్తారు ని అడిగితే అటైమ్ లో మాజీసైనికులు పేర్లు మీద ఉన్న మొత్తం పట్టాలు కెన్సల్ చేసినట్లు తెలిపారు,మాజీ సైనికులు దగ్గర పట్టాలు కూడా లేవు,ఆన్ లైన్ లో పేర్లు సింగవరం 22వ సర్వే నెంబర్ గల భూమిపై ఓ వ్యక్తి కన్ను వేసి,కెన్సల్ చేసిన పేర్లు ఆన్ లైన్ చేయించి కొనుకోవటానికి చూసారు కాని సుమారు 2008నుంచి పట్టాలు చేయించి అమ్ముకోవటానికి చూస్తున్నారు, కాని అమ్మటానికి ఏ ఆధారాలు లేనందున అమ్మటానికి అవడం లేదు,కొన్ని రోజులు తరువాత రి సర్వే ప్రాంభమైనది అ 22సర్వే నెంబర్ లో రైతులుకు రి సర్వే చేసి పట్టాలుకు అనంతగిరి మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో దరఖాస్తు లు పెట్టడం జరిగింది,ఇంతలో పారెస్ట్ అధికారులు 22సర్వే నెంబర్ పారెస్ట్ లో ఉంది, రెవిన్యూ అధికారులు పట్టాలు జారీ చేయటానికి విలు లేదు అంటు అడ్డు పడ్డారు,రెవిన్యూ,పారెస్ట్ మాది అంటే మాది అన్న సమయంలో మాకు పట్టాలు ఇచ్చారు అంటు మాజీ సైనికులు ఓ వైపు,గతంలో అనంతగిరి గిరిజన సంఘం రైతులు వైపు గిరిజన సంఘం ఉంటూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది, 22సర్వే నెంబర్ లో ఇతరులకు భూములు ఇచ్చేందుకు మేము రెడీగా లేము,మా రైతులుకు తెలియకుండా భూమి అమ్మటానికి చుస్తే అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారీ ఎత్తున గ్రామ ప్రజలుతో ధర్నా చేయటానికి సిద్ధంగా ఉన్నాం,మాజీ సైనికులు పేర్లు ఆన్ లైన్లో తీసేయాలిని డిమాండ్, భూమి సాగులో లేకుండా ఆన్లైన్ లో ఎలా చేర్పించారు, గ్రామ ప్రజలు తెలిపారు

## నష్ట పరిహారం కోసం కలిసి పోరాడుదాం... అఖిలపక్ష నిర్ణయం

యానం : నియోజకవర్గంలో ఓఎన్జిసి సంస్థ మత్స్యకారులకు అందిస్తున్న నష్ట పరిహారం అందరికీ సకాలంలో అందేలా అన్ని పార్టీలు కలిసి పోరాడుదాం అని అఖిలపక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయా పార్టీ ల ప్రతినిధులు తెలిపారు. స్థానిక గాజుల వీధిలో గల గాజుల మినీ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పలు పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ చేపల వేటే జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ఓఎన్జిసి చమురు సంస్థ పుదుచ్చేరి ప్రభుత్వానికి అందించిన సుమారు 23 కోట్ల నష్టపరిహారాన్ని ఉపాధి కోల్పోయిన బాధిత మత్స్యకారులకు సకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఈ పరిహారం విషయంలో స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల అవసరము లేని కొన్ని నిబంధనలతో ఇబ్బందులకు గురిచేత్తు సంవత్సరాల తరబడి పరిహారం రాకుండా ఇబ్బందులు పెడుతున్న అధికారులపై నూతనంగా ఏర్పాటైన జేఏసీ ద్వారా పోరాటం చేసి పరిహారం బాధితులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రామారావు,

పెసింగి శ్రీను , కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్తిబాబు,మల్లాడి బీరాస్వామి, బిజెపి పార్టీ నాయకులు కనకాల రాజు, గోపి సురేష్ ,ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీమంతుల శ్రీధర్, బీఎస్పీ పార్టీ నాయకులు దూలిపూడి మధు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొండమూరి హరి, దౌలూరి పతి ,హరిచేట్టి రాజేష్, రక్షా శీను, ప్రెస్సింగి రాంబాబు,దుగుదుర్తి అనిత, దున్న చక్రవర్తి, గనేష్ , వెంకటేశ్వర్లు, కె ఎస్ ఆర్ చౌదరి, అదిమూలం శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా నిధి విరాళాల సేకరణ



అనంతగిరి, విజయభాను న్యూస్ : నేటి నుండి సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా నిధి విరాళాల సేకరణ , ప్రజలందరూ విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాశీపట్నం గ్రామంలో ఇంటి ఇంటికి విరాళాల సేకరణలో పాల్గొన్ని 20 వేల రూపాయలు విరాళాలు సేకరించిన లికాశీపట్నం సిపిఎంపార్టీ బృందం మరియు అనంతగిరి జడ్పిటిసిదీసరి గంగరాజు ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజులి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై నిత్యం భారం మోపుతూ ప్రజావ్యతిరేక విధానాలను సాగిస్తుంది. ఫారేస్టు పోడు భూములకు 10 ఎకరాల చొప్పున ఇవ్వవలసి ఉండగా ఇవ్వకుండా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అదాని అంబానీ లకు కట్టబెడుతున్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల కార్మిక,కర్షక సమస్యలపై ప్రజలకు అండగా ఉండి నిత్యం పోరాడే సిపిఎం పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి సహకారం అందించాలని ఇంటి ఇంటా విరాళాల సేకరణలో ప్రజలను కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కాకర సింగులు, మామిడి కృష్ణ, ఆడారి సన్యాసి,ఆరికి రాంబాబు, కాకర భీమరాజు సియ్యాద్రి.రాము కార్యకర్తలు పాల్గొన్నారు.




## జామి తహసీల్దారుగా రాంభాయ్





అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి పనిచేసిన మండల తాహసీల్దార్ రాంభాయ్ జామి తహసీల్దారుగా బదిలీ. వెల్లారు శ్రీకాకుళం జిల్లా నుంచి ఎస్ నరసింహమూర్తి బదిలీపై వస్తున్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసమే పార్టీ ఏర్పాటు - జేడీ లక్ష్మీ నారాయణ



కాకినాడ, ఫిబ్రవరి 1, పూర్వ ఎసిబి జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ తాను ఎందుకు రాజకీయాలకు వచ్చానో తన మేనిఫెస్టో చదివిన ప్రతి ఒక్కరికీ అర్థం అవుతుందని తాను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా తన జై భారత్ పార్టీ పెట్టినట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గురువారం ఆయన కాకినాడ నగరంలో పలువురు మేధావులను, సీనియర్ రాజకీయ నాయకులతో కలిసి ఆయన స్థానికంగా తన మేనిఫెస్టో ఆవిష్కరించి వారికి అందజేశారు. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా తనతో పాటు నడిచేందుకు వచ్చే వారికి ఆహ్వానం పలికారు. తాను కేవలం రాష్ట్ర భవిష్యత్తు, యువత అభివృద్ధే లక్ష్యంగా పార్టీని పెట్టినట్లు లక్ష్మీ నారాయణ చెప్పారు.




## శ్రమకు తగిన నిద్ర



మెదడు పనితీరుపై వయసు ప్రభావం అపారం. వయసు పెరుగుతున్న కొద్దీ మతిమరపుతోపాటు కొత్త విషయాలను నేర్చుకునే సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే వేగం తగ్గిపోతాయి. పెరిగే వయసుతోనే కాదు, తగ్గే నిద్రతోనూ సమస్య తీవ్రం అవుతుందని పరిశోధకులు గుర్తించారు. వయసుతోపాటు వచ్చే సమస్యలను వ్యాయామం ద్వారా వాయిదా వేయవచ్చని ఇప్పటి వరకూ భావించారు. ఇందులో కొంత నిజం ఉంది. కానీ, వ్యాయామానికి తగ్గట్టు నిద్రపోతేనే ఆశించిన ఫలితాలను అందుకోగలరు. లేకపోతే శ్రమంతా వృథాయే అని నిర్ధారిస్తూ లాన్సట్ జర్నల్ ఒక పరిశోధనా ఫలితాన్ని ప్రచురించింది.

యాభై ఏండ్లు పైబడిన 8,958 మందిపై పదేండ్లపాటు నిర్వహించిన పరిశోధనలో.. మెదడు పనితీరుకు సంబంధించిన అనేక మార్పులను గుర్తించారు పరిశోధకులు. శారీరక శ్రమ (వ్యాయామాలు) చేసేవాళ్లు తగినంత నిద్రపోయినప్పుడు వాళ్ల మెదడు పనితీరు (జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే వేగం) చురుకుగా ఉన్నట్టు గుర్తించారు. ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోయేవారిలో మాత్రం మతిమరుపు పెరిగింది, నేర్చుకునే సామర్థ్యాన్నీ కోల్పోయారు. ఎన్ని కసరత్తులు చేసినా శరీరానికి నిద్ర కూడా ముఖ్యమేనని ఈ పరిశోధన రుజువు చేస్తున్నది.

### వానాకాలంలో చెవి సమస్యలు నిజంగానే ఎక్కువవుతాయా?

వానలు మొదలయ్యాయి. అక్కడక్కడా వరదరూపం దాల్చాయి. ఈ సీజన్‌లో అందరూ చర్మ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తారు. జీర్ణ వ్యవస్థనూ పట్టించుకుంటారు. కానీ చెవిని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తారు. వర ్షరుతువులో ఫంగల్ ఇయర్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువ. తేమ కారణంగా ఆ సూక్ష్మజీవులు చెవిని చుట్టుముడతాయి. అపరిశుభ్రమైన లోపలి భాగం, నాణ్యతలేని ఇయర్‌బడ్స్ కూడా సమస్యకు కారణం అవుతాయి. నొప్పి, దురద, దుర్వాసనతో కూడిన స్రావాలు, చెవిచుట్టూ వాపు.. మొదలైన లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. చెవులను సాధ్యమైనంత శుభ్రంగా ఉంచుకోవాలి. తలస్నానం తర్వాత కాటన్ వస్త్రంతో తుడుచుకోవాలి. ఇయర్‌బడ్స్ చెవిలో పెట్టుకునే అలవాటు అనారోగ్యకరం. మరీ చల్లని, మరీ పుల్లని పానీయాలు సేవించకూడదు. వర్షంలో బయటికి వెళ్లకపోవడమే మంచిది. వెళ్లినా గొడుగు తీసుకెళ్లాలి. ఇతరుల ఇయర్ ఫోన్స్ ఉపయోగించవద్దు. దీనివల్ల హానికర క్రిములు ఒకరి నుంచి ఒకరికి సంక్రమిస్తాయి. చెవిపోటు, చెవినొప్పి.. తదితర లక్షణాలు కనిపించగానే నిపుణులను సంప్రదించాలి. సొంతవైద్యం పనికిరాదు.

## పచ్చి మిర్చి వల్ల కలిగే ప్రయోజనాలు



పచ్చిమిర్చి వంటల్లో ఎక్కు వగా వాడతారు. అయితే పచ్చిమిర్చి తింటే అలర్స్ వచ్చే ప్రమాదాలు ఎక్కువ అని అంటుంటారు. డయబెటిక్ రోగులు కూడా వీటికి దూరంగా ఉండాలంటూ హెచ్చరిస్తుంటారు. అయితే పచ్చి మిర్చి వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.పచ్చిమిర్చిలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.పచ్చిమిర్చిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. వీటిని రోజూవారీ ఆహారంలో తీసుకుంటే జీవక్రియ ాగ్యంగాఉంటుంది.పచ్చిమిర్చిలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చిమిర్చి తినడం వల్ల ప్రోస్టేట్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి.పచ్చిమిర్చి కొలెస్ట్రాల్ ను తగ్గించడమే కాకుండా.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీంతో రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె సంబంధిత వ్యాధులకు కూడా చెక్ పెడుతుంది.

పచ్చిమిర్చిలో క్యాప్సైసిన్ అనే మూలకం ఉంటుంది. ఇది ఆహారపు రుచిని పెంచుతుంది. కానీ మెదడులోని ఒక భాగమైన హైపోథాలమస్ ను ప్రభావితం చేసిన వెంటనే శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. భారతదేశంలోని అత్యంత హాటెస్ట్ ప్రదేశాలలో కూడా పచ్చిమిరపకాయలు సమృద్ధిగా తినడానికి కారణం ఇదే. వీటిలోని క్యాప్సైసిన్ రక్త ప్రసరణను సమతుల్యంగా ఉంచుతుంది. దీనివల్ల జలుబు, సైనస్ ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గుతుంది. అల్సర్‌తో బాధపడుతున్న వ్యక్తులు మసాలా ఆహారాన్ని తినడం కష్టం అయినప్పటికీ, పచ్చి మిరపకాయలు తీసుకోవడం వల్ల బొబ్బలు త్వరగా నయమవుతాయి. పచ్చిమిర్చిలో విటమిన్ సి, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండటం వల్ల పచ్చిమిర్చి కళ్ళు, చర్మానికి చాలా మేలు చేస్తుంది.పచ్చిమిర్చిని చల్లగా, చీకటి ప్రదేశాలలో ఉంచాలి. గాలి, కాంతికి గురికావడం వలన దాని విటమిన్‌ను నాశనం చేస్తుంది.పచ్చిమిర్చి రక్తంలో షుగర్ లెవల్స్?ను కంట్రోల్?లో ఉంచుతాయి. డయాబెటిక్ రోగులు పచ్చిమిర్చిని తినడం మంచిదే. వీటి ద్వారా ఐరన్ పుష్కలంగా లభిస్తుంది.

పచ్చిమిర్చిని తినడం వలన బోలు ఎముకల వ్యాధి ప్రమాదం కూడా తగ్గుతుంది.

## 30 సంవత్సరాలు దాటిన పురుషులు... ఖచ్చితంగా చేయాల్సిన పనులు

ఒక మనిషి 18-20 సంవత్సరాల మధ్య చాలా బలంగా, శక్తివంతంగా ఉంటాడని అనేక సర్వేలు చెప్తున్నాయి! ఆ తరువాత, చురుకైన జీవనశైలి లేకపోతే క్రమంగా అతను తన బలాన్ని, గట్టి పటిమను కోల్పోతాడు. అందువల్ల, పురుషులు ఎల్లపుడూ ఆరోగ్య చిట్కాలను వ్యయమ చిట్కాలతో ప్రారంభించాలి. వయసు పెరగడం వాళ్ళ కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. బ్లెడ్ ప్రేసర్, మధుమేహం, ఊబకాయం సమస్యలు, పడకగది వైఫల్యాలు, నపుంసకత్వం, ఒత్తిడి వంటి రుగ్మతలు.

30ఏళ్ళ తర్వాత మగవారు చేయ కూడని 9 ఖచ్చితమైన పనులు అవును, పురుషుల ఆరోగ్య చిట్కాలు సాధారణంగా వ్యాయామం మీద ఆధారపడి ఉన్నాయి, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా యువత నుండి ఇవి విస్తరించి వస్తూ ఉన్నాయి కాబట్టి వాటిమీద నమ్మకం. కొలెస్ట్రాల్‌ను తగ్గించు కోవడానికి సహజమార్గాలు... ఆరోగ్యవంతమైన జీవితం కోసం, మంచి ఆహారం, సరైన వ్యాయామం అవసరం. పురుషులు 30 సంవత్సరాలు దాటిన తరువాత వారి సహజ టెస్టోస్టెరాన్ స్థాయిలను కోల్పోతారని గుర్తుం చుకోండి.

పరీక్షించుకోండి రక్తపోటు తక్కువగా ఉండేట్టు ప్రయత్నించండి. మీకు బ్లెడ్ ప్రేసర్ సాధారణంగా ఉన్నప్పటికీ, అది పెరగకుండా, ఆరోగ్యంగా ఉండడానికి మీ వైద్యుడిని సలహాలు అడగండి.

కొద్దిగా ఫైబర్ ని తీసుకోండి మీ ఉదయపు అల్పాహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండే ధాన్యాలు లేదా పచ్చి కూరగాయలు ఉండేట్లు చూసుకోండి. ఈ ఆహారం అనేక ఆరోగ్య సమస్యలను నిర్మూలిస్తుంది.

మీ వెన్నుపూస మీద శ్రద్ధ పెట్టండి ఊబకాయం ఉన్నవాళ్ళకు మాత్రమే వెన్నునొప్పి వస్తుందని అనుకోకండి. ఇది ఎవరికైనా, ఏ సమయంలోనైనా రావచ్చు. వెన్నునొప్పితో మీ జీవితాన్ని నరకం చేసుకోవద్దు, దాన్ని బలంగా ఉంచుకోండి.

శృంగారాన్ని ఆస్వాదించండి ప్రేమ, శృంగారం లేని జీవితం నెమ్మదిగా ఒత్తిడికి దారితీస్తుంది. ప్రేమతో కూడిన జీవితం గొప్పదని నిర్ధారిం చుకోండి. బరువు పై దృష్టి ఉంచండి మీరు 30 సంవత్సరాల వయసు దాటినపుడు, మీ జీవక్రియలో కొద్దిగా వేగం తగ్గుతుంది. దీనివల్ల మీరు రోజు కంటే కొంచెం తక్కువ తిన్నప్పటికీ బరువు పెరుగుతారు. క్యాలరీలు కరగడానికి మార్గాలను వెతకండి మెట్లు ఎక్కడం. పనిమీద కృషిచేయండి. ఒక కొత్త పంథాలో క్యాలరీలను కరిగించడానికి ఇలాంటి అనేక మార్గాలను ఆలోచించండి. ఇది మీరు బరువు పెరగకుండా కాపాడుతుంది.

మీ ఇష్టాలను వదిలేయండి పొగత్రాగడం, మద్యం సేవించడం మీకు అపారమైన ఆనందాన్ని కలిగించినప్పటికీ 30 సంవత్సరాల వయసు దాటిన తరువాత మీ ఆరోగ్యం కోసం వాటిని మానేయడం మంచిది.

మీ గుండెను రక్షించుకోండి చురుకైన జీవితం, కొవ్వులేని ఆహారం తీసుకోవడం ప్రధానాంశాలు. గుండె ఆరోగ్యంగా ఉండడానికి ఇలాంటి నియమాలను పాటించండి.

## వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మ మ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా.

మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

### డయాబెటిస్‌ను తగ్గించే నల్ల మిరియాల డ్రింక్...


ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందికి వస్తున్న వ్యాధుల్లో డయాబెటిస్ ఇప్పుడు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టైప్-1 కన్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇందుకు కారణాలు కూడా అనేకం ఉంటున్నాయి. జన్యువుల ప్రభావం, జీవనం, ఆహార శైలిలో మార్పులు, దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఇలా కారణమేమున్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడి ఇతర సమస్యలను కూడా కొని తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో వారు నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పౌష్టికాహారాన్ని తగిన సమయానికి తీసుకోవడం అనివార్యంగా మారింది. అయితే వీటితోపాటు నల్ల మిరియాలతో చేసే ఓ డ్రింక్‌ను రోజూ తాగడం వల్ల కూడా డయాబెటిస్‌ను నియంత్రిం చుకోవచ్చు. అంతేకాదు బరువు తగ్గేందుకు, శరీర నొప్పు లు తగ్గించుకునేందుకు, శక్తి కోసం, మలబద్ధకాన్ని నివారించేందుకు, డీపై ాడ్రేషన్‌కు గురి కాకుండా, ఆకలిని కంట్రోల్ చేయడానికి, ఎముకల బలం కోసం కూడా ఈ డ్రింక్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఇప్పుడు నల్ల మిరియాల డ్రింక్‌ను ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.

కావల్సిన పదార్థాలు...

నీరు - 2 కప్పులు నల్ల మిరియాల పొడి - 2 టీస్పూన్లు ఉప్పు - తగినంత గులాబీ పువ్వు రెక్కలు - కొద్దిగా తయారీ విధానం...ఒక చిన్న బౌల్‌లో 2 కప్పుల నీటిని తీసుకుని అందులో 2 టీస్పూన్ల నల్ల మిరియాల పొడిని వేసి బాగా కలపాలి. అనంతరం ఆ ద్రవాన్ని మరిగించాలి. కొద్దిగా మరిగాక అందులో కొంత ఉప్పు, కొన్ని గులాబీ పువ్వు రేకులను వేయాలి. అనంతరం మళ్లీ ఆ ద్రవాన్ని మరిగించాలి. ద్రవం మరిగాక దాన్ని దించి గోరు వెచ్చని స్థితి వచ్చే వరకు చల్లార్చాలి. తరువాత వడకట్టి తాగేయాలి. అయితే ఈ డ్రింక్‌ను నిత్యం రెండు సార్లు తీసుకుంటే ఇంకా మంచి ఫలితం కనిపిస్తుంది.

# కళ్లకలక కలకలం

## - తూర్పు, సిక్కోలులో విజృంభణ - బాధితుల్లో అధికంగా చిన్నారులు



తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాలో కండ్ల కలక విజృంభిస్తోంది. ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే లక్షణం ఉండడంతో గంటల వ్యవధిలో బాధితుల సంఖ్య పెరుగుతోంది. హాస్టల్స్, స్కూల్స్‌లో కండ్ల కలక బారిన పడిన చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. వాతావరణంలో మార్పులు, కెమికల్ రియాక్షన్, రసాయనాలు, వాహనాల పొగ, సౌందర్య ఉత్పత్తులు వాడకం, దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు, పుప్పొడి వల్ల కళ్ల కలక వస్తుందని వైద్యులు చెబుతున్నారు.

**చిన్నారులే అత్యధికం**

జిల్లాలో అనేక పాఠశాలల్లోని చిన్నారులు ఈ వ్యాధి బారినపడ్డారు. ఈ నెల 21న రాజమహేంద్రవరం ఇన్నీసుపేటలోని బాలుర హాస్టల్‌లో 45 మంది కళ్లకలకకు గురయ్యారు. రాజమహేంద్రవరంలోని కేంద్రీయ విద్యాలయంలో 12 మంది విద్యార్థులు వైరస్‌కు గురవ్వడంతో యాజమాన్యం బాధిత విద్యార్థులను దూరంగా ఉంచి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. ఆర్యాపురంలోని ఓ ప్రముఖ ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల్లో 10 మందిలో వైరస్‌ను గుర్తించి ఇంటికి పంపేశారు. కండ్లకలక బాధితులకు వైద్యం అందించిన సీతంపేటకు చెందిన ఇద్దరు ఆర్ఎంపిలు సైతం వైరస్ బారిన పడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ కళ్ల కలకల బాధితులతో ఒపి ఒక్కసారిగా పెరిగింది. రోజుకు 80 నుంచి 110 ఒపిలు నమోదవుతున్నాయి.శ్రీకాకుళం జిల్లాలో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అందరూ వ్యాధి బారిన పడుతున్నారు. పాఠశాలల్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది. అలా వారి తల్లిదండ్రులకూ వ్యాపిస్తుంది. ఈ వ్యాధితో ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెడుతుండటంతో విధులపై ప్రభావం చూపుతోంది. శ్రీకాకుళంలోని మంచు ఐ కేర్ ఆస్పత్రికి ప్రతి రోజు సుమారు 40 మంది రోగులు వస్తే అందులో 20 మంది కళ్ల కలకతో వస్తున్నారని ఆస్పత్రి ఎండి, గ్లకోమా సర్జన్ డా. మంచు వాసుదేవరావు చెప్పారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

కళ్ల కలక బాధితులు కంటి వైద్యుల సలహాలు పాటించటంతో పాటు రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలి. ఫలితంగా ఎక్కువ మందికి వ్యాప్తి చెందకుండా కట్టడి చేయవచ్చు. కంటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చల్లని నీటితో బాగా కడగాలి. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి. కంటి వైద్యులు పరిశీలించిన తర్వాత సమస్యను బట్టి మందులు వాడాలి. మొబైళ్లు, టివిలకు దూరంగా ఉండాలి. బాధితులు వినియోగించిన దుస్తులు, దప్పట్లు, ఇతర సామగ్రిని ఇతరులు వాడరాదు.

**సెల్ఫ్ ఐసోలేషన్ కేర్ తీసుకోవాలి**

చిన్నారులకు వైద్యం అందించాం. వాతావరణంలో మార్పులు కారణంగా కళ్ల కలకలు వస్తాయి.

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రెండు గంటలకు ఒకసారి కళ్లు శుభ్రం చేసుకోవాలి. వైద్యుల సలహాలు పాటించి ఐసోలేషన్‌లో ఉండటం మంచింది. బాధితులు కళ్ల అద్దాలను వినియోగించాలి. చేతులు ఎప్పటికపుడు శుభ్రం చేసుకోవాలి. ప్రతి పిహెచ్‌సిలో కళ్లకలకల నివారణకు మందులు అందుబాటులో ఉంచాం.

## పసుపు తింటే రోజూ ఎక్సర్‌సైజ్ చేసినట్టే!

చిటికెడు పసుపు చాలు. వ్యాయామాలతో సమానమైన ప్రయోజనాలు అందిస్తుంది. గుండెకు ప్రయోజనం కలిగిస్తుంది. పసుపు గుండెపోటు ముప్పును 41 శాతం తగ్గిస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని 'కర్క్యుమా' అనే పదార్థం గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. వంటల్లో వేసే చిటికెడు పసుపు వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. పరిశోధకులు తమ అధ్యయనం కోసం వివిధ వయసుల్లో ఉన్న 100 మంది మహిళలను మూడు వర్గాలుగా విభజించారు. మొదటి వర్గంవారి ఆహారంలో పసుపును జతచేశారు. రెండో వర్గం వారికి కేవలం వ్యాయామమే సూచించారు. మూడో వర్గం వారికి ఆహారంలో పసుపును భాగం చేయలేదు. వ్యాయామం కూడా చేయొద్దని తెలిపారు. రెండు నెలల తర్వాత పసుపు తీసుకున్నవాళ్లు, వ్యాయామం చేసిన వాళ్లలో గుండె ఆరోగ్యం, రక్తం పనితీరులో ఒకే విధమైన మార్పులు కనిపించాయి. మూడో వర్గం వారిలో ఈ మార్పులేమీ కనిపించలేదు. వ్యాయామం చేసే వర్గంతో వారంలో మూడుసార్లు సైక్లింగ్, వాకింగ్, ఏరోబిక్ వ్యాయామాలు చేయించారు. పసుపు తినే వారికి రోజుకు 150 మిల్లీగ్రాములు మోతాదు సూచించారు. 60 రోజుల తర్వాత ఫలితాలను పరిశీలించారు. అయితే, ఇందులో గుండె ఆరోగ్యం, రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. మిగిలిన ఆరోగ్య సూచికలను పరిగణించ లేదు. అలా అని, పసుపు తింటే వ్యాయామం మానేయాలని మాత్రం కాదు!

## చిన్నారుల చర్మం జాగ్రత్త

పసిబిడ్డల
చర్మం సున్నితమైంది. పెద్దలతో
పోలిస్తే చాలా లేతగా ఉంటుంది. కాస్త
సత్తువ సాధించుకోడానికి ఏడాది అయినా
పడుతుంది. అప్పటివరకూ తల్లిదండ్రులు జాగ్రత్తగా
ఉండాలి. బిడ్డ ఇన్ఫెక్షన్లపాలు కాకుండా కాపాడుకోవాలి.
స్నానం చేయిస్తున్నప్పుడు, బట్టలు తొడుగుతున్నప్పుడు, లోషన్లు
రాస్తున్నప్పుడు.. సున్నితంగా వ్యవహరించాలి. ఎక్కడైనా
కందిపోయినట్టు అనిపించినా, దద్దుర్లు, వాపు ఉన్నట్టు అనుమానం
వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. టాల్కమ్ పౌడర్లు,
క్రీమ్‌లు ఎంచుకుంటున్నప్పుడు.. నాణ్యమైన ఉత్పత్తులకే
ప్రాధాన్యం ఇవ్వాలి. పరిశుభ్రత పేరుతో రోజుకు
మూడునాలుగుసార్లు స్నానం చేయించడమూ సరికాదు.
ప్రతిసారీ సబ్బు రుద్దడం అసలు మంచిది కాదు.
రోజుకు రెండు పూటల స్నానం సరిపోతుంది.
అదీ గోరువెచ్చని నీళ్లతోనే.

## ఈ లక్షణాలు కనిపిస్తే హార్ట్ ఎటాక్ రావచ్చంట జాగ్రత్త!

హార్ట్ ఎటాక్ .. ఇటీవలి కాలంలో వయసుతో సంబంధంలో లేకుండా చాలా మంది ఎదుర్కొంటున్న తీవ్ర ఆరోగ్య సమస్య. హైపర్? టెన్షన్?, గ్యాస్ట్రిక్ ఎసిడిటీతో బాధ పడుతున్న వారికి కూడా హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదముందని ఓ నివేదికలో తేలింది. ఎసిడిటీ, హైపర్? టెన్షన్? వల్ల వచ్చేది కేవలం పానిక్ ఎటాక్ మాత్రమే కావచ్చు అనేది ఆ నివేదిక సారాంశం. అయితే ఇది హార్ట్ ఎటాక్‌కు దారి తీసే సంకేతంగా భావించాలని పేర్కొంది బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్. బీహెచ్‌ఎఫ్ ప్రకారం.. ఈ పానిక్ ఎటాక్ కూడా గుండె పోటు వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది గుండె పోటు ఆందోళనలు మరింత తీవ్రం చేస్తుందని చేస్తుంది. ఇంకా చెప్పాలంటే గుండె జబ్బులతో బాధపడుతున్న వ్యక్తి.. పానిక్ ఎటాక్?కు గురైనా అందులో హార్ట్ ఎటాక్ ను పోలిన లక్షణాలు ఉంటాయని బీహెచ్‌ఎఫ్ నిపుణులు చెబుతున్నారు.

**పానిక్ ఎటాక్ లక్షణాలు ఇలా..**

ఊపిరాడకపోవడం, నలతగా అనిపించడం, అలసటగా ఉండటం లేదా శరీరం వేడెక్కడం, గుండె నొప్పిగా అనిపించడం, గుండెలో ఆందోళనగా అనిపించడం, ఎక్కువ చలి లేదా వేడిగా అనిపించడం, కళ్ల మసకబారడం, వేళ్లు జలదరించడం, చెవిలో శబ్దాలు వినిపించడం లక్షణాలు ప్రభావం ఇలా.. హార్ట్‌ఎటాక్ కు సంబంధించిన లక్షణాలు ఒక్క సారిగా కనిపించడం లేదా కొన్ని రోజుల నుంచి కొనసాగుతూ రావచ్చు. వీటన్నింటికి తోడు గురక లేదా విపరీతమైన దగ్గు వంటి లక్షణాలు కూడా కనిపించొచ్చని బీహెచ్ ఎఫ్ హెచ్చరిస్తోంది. (ఊపిరి తిత్తుల్లో ద్రవాలు పేరుకుపోవడం వల్ల కూడా ఈ లక్షణాలు కనిపించొచ్చు.)

ఈ లక్షణాలన్నీ.. గుండెపోటుకు సంబంధించి సాధారణమైన లక్షణాలు. అలా కాకుండా.. మయో క్లీనిక్ ప్రకారం హార్ట్ ఎటాక్ వచ్చిన వారిలో కనిపించే సాధారణ లక్షణాలు ఇలా ఉంటాయి.

# స్టార్టప్,ఇంక్యుబేషన్ రంగంలో ఏయూ వేగంగా ప్రగతి సాధిస్తోంది

## – పర్డు యూనివర్సిటీ ఎంటర్ప్యూనర్షిప్ కన్సల్టెంట్ జూలియాన




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలలో ఏయూ వేగంగా ప్రగతి సాధిస్తోందని పర్డు యూనివర్సిటీ ఎంటర్ప్యూనర్షిప్ ప్రోగ్రాం కన్సల్టెంట్ జూలియాన కాసవాన్ అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గత కొన్నిరోజులుగా ఏయూ ఆ హబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలలో భాగస్వామి కావడం జరిగిందని వీసీ ప్రసాద రెడ్డికి తెలియజేశారు. ఏయూ స్టార్టప్ వ్యవస్థ ఎంతో వేగంగా ప్రగతిని సాధిస్తోందన్నారు. పర్డు యూనివర్సిటీకి సారూప్యత కలిగిన విధంగా ఇక్కడ వసతులు, వనరులు ఉన్నాయన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఎంటర్ప్యూనర్ ఎకో సిస్టమ్ నిర్మించి, అభివృద్ధి చేసిన విదానం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. విశాఖ నగరం ఎంతో సుందరంగా ఉంటుందన్నారు. బీచ్ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. తాను నగరంలో ట్రెక్కించ్ చేసి దేవాలయాలను సైతం సందర్శించానని, విశాఖలో తన అనుభూతులను ఆమె పంచుకున్నారు. పర్డుయూనివర్సిటీలో గత 12 సంవత్సరాలుగా స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలలో పనిచేస్తోందన్నారు. ఏయూలో కేవలం రెండు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి 150కిపైగా స్టార్టప్ సంస్థలు ఇక్కడ పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పర్డు యూనివర్సిటీతో సంయుక్తంగా కోర్సులను నిర్వహించే దిశగా కృషి చేయాలని సూచించారు.

రెండు వర్సిటీలు సంయుక్తంగా డబుల్ డిగ్రీ, ట్విన్నింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించే దిశగా పనిచేయాలని చెప్పారు. అనంతరం వర్సిటీ తరపున జూలియాన కాసవాన్ని సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ ఆ హబ్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

## - నాలుగు రోజులపాటు అభిప్రాయాలు వ్యక్తం చేసినవారు 62 మంది



విశాఖపట్నం(విజయభాను న్యూస్): విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నాలుగు రోజులపాటు విద్యుత్ చార్జీలకు సంబందించి విద్యుత్ సంస్థల ప్రతిపాదనలపై ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి అధ్యక్షతన సభ్యులు పివిఆర్ రెడ్డి, ఠాకూర్ రామసింగ్ లతో కలిసి నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ గురువారంతో ముగిసింది. బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి ఏపీజెన్కో కు సంబందించిన ఉత్పత్తి సంస్థల నుంచి విద్యుత్ కొనుగోళ్ళ ధరల ప్రతిపాదనలను ఏపీజెన్కో ఎండి కెవిఎన్ చక్రధరబాబు చదివి వినిపించారు. ఏపీజెన్కో సమర్పించిన నివేదికలపై ఎం వేణుగోపాలరావు, సిహెచ్ బాబూరావు, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ అఫ్ కామర్స్ & ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు, విద్యుత్ సంస్థల తరపున ఈపిడిసిఎల్ సిజిఎం డి సుమన్ కళ్యాణి మొదలైనవారు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు ఏపీజెన్కో ఎండి కెవిఎన్ చక్రధరబాబు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గృహ, వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక, వివిధ వర్గాలకు చెందిన వినియోగదారులుగాని, వారి ప్రతినిధులుగాని ఈ నాలుగు రోజులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సర్కిల్, డివిజన్ కార్యాలయాలతో పాటు వ్యక్తిగతంగా 62 మంది ప్రజాభిప్రాయసేకరణకు వర్చువల్ గా హాజరై పలు అంశాలపై సూచనలను, అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియచేసారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 కేంద్రాల నుంచి వర్చువల్ గా నిర్వహించడం వలన మారుమూల గ్రామాల నుంచి సైతం వ్యయప్రయాసలు లేకుండా ఎక్కువమంది తమ సమీప సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అంతేకాకుండా సాంకేతిక సదుపాయం కలిగిన వినియోగదారులు వారి నివాసాలు / కార్యాలయాల నుంచే ప్రత్యక్షంగా మాట్లాడే సౌకర్యం కల్పించామన్నారు. ఈ నాలుగు రోజులు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చాలా మంది కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను, లేని అంశాలను కూడా ప్రస్తావించారని, కమిషన్ పరిధిలో లేని వాటిని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోమని సూచిస్తామని, కమిషన్ పరిధిలో ఉన్నవాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.




# ఆయుర్వేద ఔషధ పరిశోధనలలో సిసిఆర్ఎఎస్ కృషి

## గీతం అంతర్జాతీయ సదస్సులో ఆయిష్ డైరక్టర్ డాక్టర్ బాబు



సాగర్నగర్ **(విజయభాను న్యూస్) :** దేశంలోని ఔషధ పరిశోధనలు సామాన్య ప్రజలకు చేరువ కావడానికి కేంద్ర ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చి ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (సిసిఆర్ఎఎస్) విశేషంగా కృషి చేస్తోందని సెంట్రల్ ఆయుర్వేదిక్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ డైరక్టర్ డాక్టర్ జి.బాబు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో ఆరోగ్య రక్షణకు సంబంధించిన పరిశోధనలకు గల అవకాశాలు మరియు సవాళ్ళు అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సును గురువారం తేది:01-02-2024న ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఆయుష్-64 ఔషధం దేశ వ్యాప్తంగా ప్రజలకు వినియోగంలోకి తెచ్చామని అదే తరహాలో ఆయుష్-84, ఆయుష్-56, ఆయుష్ మానస్, ఆయుష్ రసాయన తదిత ఔషధాలను వివిధ రోగాల నివారణకు వాడటం ఆయుర్వేదంపై ప్రజలకు గల నమ్మకాన్ని తెలియజేస్తోందన్నారు. కలకత్తాలోని తమ ఆయుష్ అనుబంధ విభాగం ఔషధ పరిశోధనలతో పాటు 40 రకాల ఔషదాల తయారీ పై దృష్టి సారించిందన్నారు. కలకత్తాతో సహ దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆయష్ ఆస్పత్రులు, రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాలకు ఆదరణ పెరుగుతోందన్నారు. ఔషధ పరిశోధనలను ప్రోత్సహిచడానికి దేశంలోని ఐఐటిలు, సి.ఎస్.ఐ.ఆర్ ప్రయోగశాలలు, నైపర్ వంటి ప్రఖ్యాత సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో జరుగుతున్న పరిశోధనలను ఆయన అభినందించారు.

గౌరవ అతిధిగా హజరైన భారత ప్రభుత్వ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఎ.రామకిషన్ మాట్లాడుతూ భారత ఔషధ పరిశ్రమ 53 బిలియన్ల డాలర్ల వృద్ధి సాధించిందని ప్రపంచంలోని ఔషధ ఉత్పత్తులకు కేంద్రంగా మారిందన్నారు. ఔషధ ఉత్పత్తులలో నూతన ఆవిష్కరణలవైపు దేశం అడుగులు వేస్తోందని దీనికి విద్యాలయాలలోని యువ పరిశోధకులు సహకారం అవసరమన్నారు. నూతన ఔషధాల పరిశోధనలకు ముందుకు వచ్చేవారికి తమ సహకారం ఉంటుందన్నారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ దేశ ఆరోగ్యరంగం, వైద్య పరిశోధనలలో సహితం బలోపేతంగా తయారువుతోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్దాస్ మాట్లాడుతూ ఔషధాల కోసం ప్రపంచదేశాలు ప్రస్తుతం భారతదేశంవైపు చూస్తున్నాయని, పరిశోధకులు మానవాళికి మేలు చేసే దిశగా అధ్యయనాలు చేపట్టాలన్నారు. కోవిడ్ సమయంలో స్వల్పకాలంలో అభివృద్ధి చేసిన వ్యాక్సిన్ల ద్వారా భారత దేశ ఔషధ పరిశోధనలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా, ప్రొఫెసర్ జి.శివకుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ పార్ధారాయ్, కో-కన్వీనర్ డాక్టర్ పి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే ఇంగ్లాండ్తో భారత్ రెండో టెస్టు

*విశాఖ : నాలుగేళ్ల తర్వాత విశాఖపట్నంలోని వైఎస్సార్ ఏసీఏ- వీడీసీఏ స్టేడియంలో మరో టెస్టు మ్యాచ్కు రంగం సిద్ధమైంది. తొలి టెస్టులో ఓటమితో ఒత్తిడి ఎదుర్కొంటున్న టీమ్ఇండియా.. బజ్బాల్ ఆటతో సిరీస్లో శుభారంభం చేసిన ఇంగ్లాండ్తో తలపడనుంది. శుక్రవారం ఈ రెండు జట్ల మధ్య రెండో టెస్టు ఆరంభమవుతుంది. మొదటి టెస్టులో తొలి ఇన్నింగ్స్లో ఆధిపత్యం ప్రదర్శించినప్పటికీ భారత్ 28 పరుగుల తేడాతో ఓడింది. పరుగుల పరంగా చూస్తే తక్కువే కావొచ్చు.. కానీ పెద్దగా అనుభవం లేని ప్రత్యర్థి స్పిన్కు దాసోహమన్న తీరు మాత్రం ఊహించనిదే. ఇప్పుడు రెండో టెస్టులో గెలవాలంటే భారత బ్యాటింగ్ మెరుగుపడాల్సిందే. గత మ్యాచ్లో రాణించిన జడేజా, రాహుల్ లేకపోవడం దెబ్బే. విశాఖలో టెస్టుల్లో అజేయ రికార్డును భారత్ కొనసాగించాలంటే ఈ మ్యాచ్లో ఆరంభం నుంచి చివరి వరకూ పట్టు వదలకుండా పోరాడటం ముఖ్యం. ప్రత్యర్థి స్పిన్నర్లకు అడ్డుకట్ట వేయడం కోసం మన బ్యాటర్లు స్వీప్ షాట్లపై దృష్టి పెట్టి, నెట్స్లో ఎక్కువగా సాధన చేశారు.*

# వర్ధమాన క్రికెటర్ కేఎస్ భరత్ కు సన్మానం



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ దేశం గర్వించదగ్గ బిడ్డ అని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్నారు. విశాఖ వేదికగా నేటి నుంచి 5 రోజుల పాటు భారత్ ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఇందులో భాగంగా కేఎస్ భరత్ తన సొంత గడ్డ విశాఖ గ్రౌండ్లో తొలిసారిగా భారత్ తరపున ఆడుతున్నందున ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున గురువారం డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కేఎస్ భరత్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సిటీ పోలీస్ కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ విశాఖలోనే పుట్టి, పెరిగి ఇక్కడేనిర్వహిస్తున్న టెస్టు మ్యాచ్లో భారత్ తరపున ఆడటం గర్వించదగ్గ విషయం అని అన్నారు. పట్టుదలతో భరత్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఆయనకు తల్లిదండ్రులు అందించిన సహకారం కారణంగానే దేశం తరపున ఆడే అవకాశం దక్కిందన్నారు. ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్రెడ్డి మాట్లాడుతూ బ్యాటింగ్, వికెట్ కీపింగ్లో తన ప్రతిభ, కృషి, పట్టుదల ఉండటం వల్లే భరత్ రాణించారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 58 రంజీ మ్యాచ్లు ఆడి, 3521 పరుగులు 6 సెంచరీలు, 23 అర్ధసెంచరీలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి ఎ.వి.చలం, సీఈవో డా. యం.వి.శివారెడ్డి, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ ఎన్.గీత, వీడీసీఏ కార్యదర్శి కె.పార్ధసారథి, సీఎఫ్ఓ ఎం.నవీన్ కుమార్, గేమ్ డెవలప్మెంట్, ఆపరేషన్స్ జనరల్ మేనేజర్లు యం.ఎస్.కుమార్, ఎస్.ఎం.ఎన్.రోహిత్, కేఎస్ భరత్ కుటుంబ సభ్యులు, కోచ్ క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయాలి

## – జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కేసుల పరిష్కారానికి రాజీయే అత్యుత్తమ మార్గమని ఆ దిశగా న్యాయ, పోలీసు అధికారులు, ఇతర విభాగాల అధికారులు చర్యలు చేపట్టాలని, మార్చి 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లు, ఇతర అంశాలపై చర్చించే నిమిత్తం జిల్లా కోర్టు నూతన భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం గురువారం సాయంత్రం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. ఆయా విభాగాల పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పంపించాలని తదుపరి చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇన్సూరెన్స్, రెవెన్యూ, తదితర కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ వేదికగా అత్యధిక కేసులు పరిష్కారానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.




ఈ సమావేశంలో మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి, రెండో అదనపు జడ్జి ఎం. వెంకటరమణ, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, క్రైమ్ డీసీపీ పి. వెంకట రత్నం, అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ పి. సత్యనారాయణ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఎస్పీ కె. ధీరజ్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్. రాంబాబు, జిల్లా కోర్టు సీనియర్ జడ్జిలు, అదనపు జడ్జిలు, న్యాయవాదులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో 18 మందికి టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం ఫిబ్రవరి 1: టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి పొందినవారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో జీవీఎంసీ నందు ఆఫీస్ సబార్డినేటర్లు, పీహెచ్ వర్కర్లు, నాన్ పీహెచ్ వర్కర్లకు టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి నియమామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి పొందిన వారు జీవీఎంసీలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందడంతో పాటు జీవీఎంసీ యొక్క ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, A.O (ఎడ్మిన్) పి.పద్మజ, పర్యవేక్షకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⭑ Phone : 2564353, Fax : 0891-2569004 ⭑ e-mail: vijayabhanudaily@gmail.com